
TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
బుధవారం, జూలై 3,2024




## సీఎంతో పలు సంస్థల ప్రతినిధుల భేటీ



సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం, జూలై 3,2024 పేజీలు :8 వెల :రూ 6/-

# యూపీలో పెనువిషాదం సత్సంగ్ లో తొక్కిసలాట

రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి



**116 మంది మృతి 150 మందికి పైగా గాయాలు**

**మృతుల కుటుంబాలకు రూ 2 లక్షలు, క్షత గాత్రులకు రూ 50 వేలు ఎక్స్ గ్రేషియా**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
భోలే బాబా పాద ధూళి కోసం వచ్చిన భక్తులు ఆ మట్టిలోనే కలిసిపోయిన పెను విషాద ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాథ్రస్ జిల్లా ఫుల్‌రయీ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ ప్రాంతంలో ప్రసిద్ధుడైన భోలే బాబా దర్శనం కోసం ఒక్కసారిగా జనం ఎగబడటంతోపాటు ఆయన పాదాల చుట్టూ ఉన్న మట్టిని మిగతా 2 పేజీలో

## డబ్బులిచ్చి పోస్టింగ్ కు ప్రయత్నిస్తే వేటు తప్పదు

**అలాంటి పోలీసులను ఏసీబీ, విజిలెన్స్ వెంటాడతాయ్**

**పోలీసు ఉన్నతాధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక**

**డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణలో భాగం కావాలని సినీ పరిశ్రమకు పిలుపు**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
డబ్బులిచ్చి కోరుకున్న పోస్టింగ్ తెచ్చుకునేందుకు ప్రయత్నించే పోలీసులపై వేటు తప్పదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. అలాంటివారిని ఎవరూ కాపాడలేరని.. ఏసీబీ, విజిలెన్స్ వెంటాడుతాయని స్పష్టంచేశారు. విధినిర్వహణలో సామర్థ్యం, ప్రతిభ కనబరిచేవారికే పోస్టింగ్‌లలో, బదిలీల్లో ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఐపీఎస్ సందీప్ శాండిల్య పదవీకాలం పొడిగించడమే ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలోని ఇన్‌స్పెక్టర్లు, ఆపై స్థాయి అధికారులతో హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంగళవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. టీజీ న్యాబ్, టీజీ సైబర్ సెక్యూరిటీ విభాగాలకు రూ.8 కోట్లతో కొనుగోలు చేసిన 155 వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 'దేశంలోకి చొరబాట్లను నియంత్రించేందుకు సరిహద్దుల్లో సైనికులు పహారా కాస్తున్న మాదిరిగానే ఏవోబీ నుంచి రాష్ట్రంలోకి గంజాయిని రానీయకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలి. పదేళ్లలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో గల్లీగల్లీలో గంజాయి దొరుకుతోంది. గంజాయి మత్తులో చిన్నపిల్లలపై సైతం అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. అయితే, పోలీసులు



రాజకీయ నిఘా, ప్రజాప్రతినిధుల భద్రతపై శ్రద్ధ పెడుతూ.. నేరగాళ్లను వదిలివేస్తున్నారు. నాతో సహా ప్రజాప్రతినిధులెవరికీ మితిమీరిన భద్రత అవసరం లేదు. ఇకపై నేర నియంత్రణకే ప్రాధాన్యమివ్వాలి. రాష్ట్రంలో కాలుపెట్టాలంటేనే సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల ముఠాలు భయపడేలా చేయండి. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది బాధితులు, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు మాత్రమే. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల కట్టడిలో సమర్థంగా పనిచేసిన పోలీసులకు నగదు ప్రోత్సాహం, పదోన్నతులు కల్పిస్తాం. ఈ విషయమై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి విధివిధానాలు సిద్ధం చేస్తాం. సైనిక స్కూళ్ల మాదిరిగా గ్రేహౌండ్స్‌కు చెందిన 50 ఎకరాల స్థలంలో పోలీసు స్కూల్ ఏర్పాటు చేస్తాం. ఆరో తరగతి నుంచి మిగతా 2 పేజీలో

## వినూత్న ఆలోచనలతో ముందుకు రండి

**ప్రజలకు జవాబుదారీగా ఉండాలి**

**రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి**

**ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
వ్యక్తుల ఇష్టాయిష్టాలతో తమ ప్రభుత్వానికి సంబంధం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా అధికారులపై రాగద్వేషాలేమీ లేవని, కేవలం పనితీరు ఆధారంగానే వారికి తదుపరి ఉన్నత అవకాశాలుంటాయని, బాగా పనిచేసే వారికి ప్రోత్సాహకాలుంటాయని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో వినూత్న ఆలోచనను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. లేనిపోని సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, ముఖ్యమంత్రి కార్యాలయం ఇచ్చే సలహాలు, సూచనలు పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులతోపాటు క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాల అమలు తీరును స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. స్థానిక ప్రజలను కలుసుకునేలా తన పర్యటన ఉంటుందని అధికారులను అప్రమత్తం చేశారు. తాను వారానికో జిల్లాలో పర్యటిస్తానని, త్వరలోనే జిల్లా పర్యటనల షెడ్యూలు విడుదల చేస్తామని స్పష్టంచేశారు. సచివాలయంలో మంగళవారం అన్ని విభాగాల కార్యదర్శులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ ఎ.శాంతికుమారి, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, మొత్తం 29 విభాగాలకు చెందిన ఐఏఎస్ ఉన్నతాధికారులు మిగతా 2 పేజీలో

# ఆర్టీసీలో ఉద్యోగాల జాతర

**ఆర్టీసీలో 3,035 కొలువులు**

**భర్తీకి రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం**

**అత్యధికంగా 2 వేల డ్రైవర్ పోస్టులు**

**కొత్త రక్తంతో సంస్థ బలోపేతం: మంత్రి పొన్నం**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)లో వివిధ కేటగిరీల్లో 3,035 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం పచ్చజెండా ఊపింది. ఆర్టీసీ యాజమాన్యం పంపిన ప్రతిపాదనలు అన్నింటికీ ఆమోదం తెలిపింది. మొత్తం 11 రకాల పోస్టులకు నియామకాలు జరపనున్నారు. భర్తీ చేసే కొలువుల్లో మూడింట రెండొంతులు (2 వేలు) డ్రైవర్ పోస్టులు ఉన్నాయి. ఆ తర్వాత అత్యధికంగా శ్రామిక్ విభాగంలో 743 కొలువులున్నాయి.

**పుష్కరకాలం తర్వాత నియామకాలు**

ఆర్టీసీలో చివరిసారిగా 2012లో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో నియామకాలు




జరిగాయి. ఆ తర్వాత 12 ఏళ్లలో కారుణ్య నియామకాలు మినహా ఇతర పోస్టులు భర్తీ చేయలేదు. దీంతో సంస్థలో భారీ సంఖ్యలో ఖాళీలు ఉన్నాయి. మరోవైపు మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ ప్రయాణికుల సంఖ్య 10 లక్షల మేర పెరిగింది. ఏటా పెద్దసంఖ్యలో సిబ్బంది పదవీ విరమణలతో ఉన్న ఉద్యోగులపై ఒత్తిడి పెరిగింది. అదనపు బస్సుల కోసం ఖాళీల భర్తీ అవసరం మరింత పెరిగింది. వీటి భర్తీతో ఏడాదికి రూ.100.80 కోట్ల మేర అదనపు భారం పడుతుందని సంస్థ కొద్ది నెలల క్రితం మిగతా 2 పేజీలో

## ఆడపిల్లల అదృశ్యంపై ప్రత్యేక సెల్



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
ఆంధ్రప్రదేశ్ నుంచి ఐదేళ్లలో 30వేల మంది ఆడపిల్లలు అదృశ్యమైతే వైకాపా ప్రభుత్వం కనీసం ప్రెస్‌మీట్ కూడా పెట్టలేదు. పోలీసులూ స్పందించలేదు. ఆడబిడ్డలు దూరమై ఆ తల్లిదండ్రులు తల్లడిల్లారు. భీమవరానికి చెందిన ఓ బాలికను ప్రేమపేరుతో మోసపుచ్చి తొమ్మిది నెలల క్రితం తీసుకెళ్లారని ఓ తల్లి ఏడుస్తూ చెప్పారు. దీనిపై పరిశోధన చేయాలని విజయవాడ పోలీసులను కోరితే వెంటనే స్పందించారు. దర్యాప్తు చేసి బాలిక జమ్మూకశ్మీర్‌లో ఉందని 72 గంటల్లోపే గుర్తించారు. అక్కడి పోలీసుల సహకారంతో తీసుకొచ్చే ఏర్పాట్లు చేశారు. ఒక ప్రభుత్వం అనుకుంటే మిగతా 2 పేజీలో



విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION

ప్రాంతీయం

అక్షర విజేత

బుధవారం, జూలై 3,2024

# మట్టి రాసిన మరణ శాసనం.. 116 మంది దుర్మరణం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

భోలే బాబా పాద ధూళి కోసం వచ్చిన భక్తులు ఆ మట్టిలోనే కలిసిపోయిన పెను విషాద ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాథ్రస్ జిల్లా ఫుల్‌రయీ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ ప్రాంతంలో ప్రసిద్ధుడైన భోలే బాబా దర్శనం కోసం ఒక్కసారిగా జనం ఎగబడటంతోపాటు ఆయన పాదాల చుట్టూ ఉన్న మట్టిని సేకరించేందుకు ప్రయత్నించడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో 116 మంది దుర్మరణం పాలయ్యారు. వందల మంది గాయపడ్డారు. మరణించిన వారిలో 108 మంది మహిళలు, ఏడుగురు చిన్నారులు ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**ఒకరిపై ఒకరు పడి..**

భోలే బాబా సత్సంగ్ కార్యక్రమాన్ని గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్నారు. మంగళవారం చివరి రోజు కావడంతో ఆయనను దర్శించుకునేందుకు, ఆయన పాదాల చెంత మట్టిని సేకరించి తీసుకెళ్లేందుకు భారీగా భక్తులు వచ్చారు. ఈ సందర్భంగా తొక్కిసలాట చోటుచేసుకోవడంతో గాలి ఆడక పలువురు ఒకరిపై ఒకరు పడి మృతి చెందారు. 23 మృతదేహాలను ఎటా జిల్లా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన మృతదేహాలను, క్షతగాత్రులను అంబులెన్సులు, కార్లు, ట్రక్కులు, టెంపోల్లో హాథ్రస్‌లోని సికంద్రరావ్ ట్రామా కేర్ సెంటర్‌కు తీసుకెళ్లారు. ఆసుపత్రి ఆవరణలో మృతదేహాలను ఉంచడంతో బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి. ట్రక్కులో ఐదారు మృతదేహాలు ఉండగా ఒక మహిళ కన్నీరు మున్నీరవుతున్న దృశ్యం హృదయ విదారకంగా కనిపించింది.

**ఇంటికి వెళ్లే సమయంలో..**

సత్సంగ్‌ను ముగించుకుని సాయంత్రం 3.30 గంటల సమయంలో భక్తులంతా ఇంటికి వెళ్లే సమయంలో ఈ తొక్కిసలాట జరిగిందని, జనమంతా ఒకరిపై ఒకరు పడటంతో ఎక్కువ మంది చనిపోయారని ప్రత్యక్ష సాక్షి శకుంతలా దేవి తెలిపారు. భక్తుల భారీ రద్దీవల్లే తొక్కిసలాట చోటుచేసుకుందని సికంద్రరావ్ ఠాణా అధికారి ఆశిష్ తెలిపారు. సత్సంగ్ నిర్వాహకులపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50,000 చొప్పున పరిహారాన్ని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు.

**గంటన్నరలోనే అంతా ముగిసింది**

భోలే బాబా గంటన్నరపాటు ఈ కార్యక్రమంలో గడిపారు. ఆ తర్వాత బయలుదేరిన సమయంలో ఆయన పాదాలను తాకడానికి భక్తులు ఒక్కసారిగా ఎగబడటంతో తొక్కిసలాట జరిగింది. మైదానం చిత్తడిగా ఉండటంతో మరింత ప్రమాదకరంగా మారిందని సత్సంగ్‌లో పాల్గొన్న సోను కుమార్ తెలిపారు.

మైదానాన్ని మించి జనం వచ్చారని, ఏర్పాట్లు అందుకు తగ్గట్లుగా లేవని ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు.

**పార్లమెంటులో నివాళి**

లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ మాట్లాడుతున్నప్పుడు ఘటన గురించి తెలియడంతో ఆయన వెంటనే సంతాపం ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. 'ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు యూపీ ప్రభుత్వంతో నిరంతరం టచ్‌లో ఉన్నారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సభ ద్వారా హామీ ఇస్తున్నా' అని ప్రధాని పేర్కొన్నారు.

హృదయం ద్రవించే ఘటన ఇదని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆవేదన వ్యక్తం చేశారు. హాథ్రస్ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విచారం వ్యక్తం చేశారు.

మృతులకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, బీఎస్పీ అధినాయకురాలు మాయావతి తీవ్ర సంతాపం తెలిపారు.'తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. 'ఇండియా' కూటమి శ్రేణులు సహాయక చర్యల్లో భాగం కావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

ప్రైవేటు కార్యక్రమం కావడంతో సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ అనుమతి ఇచ్చారు. వేదిక బయట భద్రతను స్థానిక పోలీసులు కల్పించారు. వేదిక లోపల నిర్వాహకులే భద్రతా ఏర్పాట్లు చేసుకున్నారు. దీంతో భక్తులను నియంత్రించడం వారివల్ల కాలేదు.

**నేలపైనే మృత దేహాలు**

తొక్కిసలాట ఘటనలో చనిపోయిన వారి మృత దేహాలు హాథ్రస్‌లోని సికంద్రరావ్ ఆసుపత్రి వద్ద నేలపైనే చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. స్పృహ కోల్పోయినవారూ మృతదేహాల పక్కనే పడి ఉన్నారు. గాయపడినవారు ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద నేలపైనే పడుకుని కనిపించారు. వారి చుట్టూ బంధువులు ఉన్నారు. ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేవు. కనీసం ఆక్సిజన్ కూడా లేదు.

**ఎవరీ భోలే బాబా?**

: ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన నారాయణ్ సాకార్ హరి.. అలియాస్ సాకార్ విశ్వ హరి.. 'భోలే బాబా'గా ప్రసిద్ధి. ఎటా జిల్లా బహదూర్ గ్రామానికి చెందిన ఆయన.. బాల్యంలో తండ్రితో కలిసి వ్యవసాయం చేసేవాడు. గతంలో ఇంటెలిజెన్స్ బ్యూరోలోనూ పని చేసినట్లు చెప్పుకొనేవాడు. 26 ఏళ్ల క్రితమే ఉద్యోగం వదిలేసి ఆధ్యాత్మికబాట పట్టినట్లు ప్రచారం చేసుకున్నాడు. తనకు గురువు అంటూ ఎవరూ లేరని, సమాజ హితం కోసమే ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు చెబుతుంటాడు. అలీగఢ్‌తోపాటు హాథ్రస్ జిల్లాల్లో ప్రతి మంగళవారం సత్సంగ్ పేరుతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతుంటారు. వీటికి వేల సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. 'భోలే బాబా'కు పలు రాష్ట్రాల్లో వేల మంది అనుచరులున్నారు. కార్యక్రమాల నిర్వహణకు వాలంటీర్లు ఉంటారు. కొవిడ్ మహమ్మారి విజృంభణ సమయంలోనూ భారీ సంఖ్యలో భక్తులు ఆయన కార్యక్రమాలకు హాజరయ్యారు. తాజాగా ఫుల్‌రయీ గ్రామంలో సత్సంగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనికి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

# వినూత్న ఆలోచనలతో ముందుకు రండి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

వ్యక్తుల ఇష్టాయిష్టాలతో తమ ప్రభుత్వానికి సంబంధం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా అధికారులపై రాగద్వేషాలేమీ లేవని, కేవలం పనితీరు ఆధారంగానే వారికి తదుపరి ఉన్నత అవకాశాలుంటాయని, బాగా పనిచేసే వారికి ప్రోత్సాహకాలుంటాయని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో వినూత్న ఆలోచనను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. లేనిపోని సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, ముఖ్యమంత్రి కార్యాలయం ఇచ్చే సలహాలు, సూచనలు పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులతోపాటు క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాల అమలు తీరును స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. స్థానిక ప్రజలను కలుసుకునేలా తన పర్యటన ఉంటుందని అధికారులను అప్రమత్తం చేశారు. తాను వారానికో జిల్లాలో పర్యటిస్తానని, త్వరలోనే జిల్లా పర్యటనల షెడ్యూలు విడుదల చేస్తామని స్పష్టంచేశారు.

సచివాలయంలో మంగళవారం అన్ని విభాగాల కార్యదర్శులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ ఎ.శాంతికుమారి, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, మొత్తం 29 విభాగాలకు చెందిన ఐఏఎస్ ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తమ శాఖల పనితీరును మెరుగుపరిచేందుకు అవసరమైన ప్రక్షాళన చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యానికి అనుగుణంగా పనిచేయాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఉన్నతాధికారులంతా విధిగా తమ పరిధిలోని శాఖలు, విభాగాలపై పట్టు సాధించాలని స్పష్టం చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రజాపాలనను అందించేందుకు అందరూ బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి ఏం మాట్లాడారంటే..

**ప్రభుత్వ ప్రాధాన్యానికి తగ్గట్లుగా..**

"ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు పలువురు ముఖ్యమంత్రులతో పనిచేసిన అనుభవమున్న అధికారులు ఇప్పటికీ కీలక విభాగాల్లో ఉన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రాధాన్యాన్ని గుర్తించి అధికారులు తమ పనితీరును చాటుకోవాలి. ప్రజలకు మేలు జరిగే పనులు చేయాలనే సంకల్పంతో విధులు నిర్వహించాలి. ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి. అధికారులందరూ ఏకతాటిపై పనిచేస్తేనే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది. సచివాలయం నుంచి క్షేత్రస్థాయి వరకు అందరూ తమ విభాగాలపై పట్టు సాధించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో ఐదింటిని అమలు చేసింది. తర్వాత 100 రోజులు ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, పనులు నిలిచిపోయాయి. ఇకపై అధికారులు విధిగా పరిపాలనపైనే దృష్టి సారించాలి. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది. మీ శాఖల పనితీరును మెరుగుపరిచేందుకు అవసరమైతే అధికారులు, సిబ్బంది ప్రక్షాళన చేపట్టాలి. రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలను ఎప్పటికప్పుడు నేరుగా సీఎంవోతో పంచుకోవాలి.

**క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి**

ప్రజలకు సుపరిపాలనను అందించేందుకు అధికారులు క్రమశిక్షణ, సమయపాలనను పాటించాలి. కార్యాలయాలకే పరిమితం కాకుండా.. తమ విభాగం పనితీరును పర్యవేక్షించేందుకు వారానికి ఒకరోజు విధిగా జిల్లాల్లో క్షేత్ర పర్యటనలు చేపట్టాలి. నెలకోసారి అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలి. సంబంధిత విభాగం చేపట్టిన కార్యక్రమాలు, జరుగుతున్న పనుల పురోగతిని

# ఆర్టీసీలో ఉద్యోగాల జాతర.

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

ఏటా పెద్దసంఖ్యలో సిబ్బంది పదవీ విరమణలతో ఉన్న ఉద్యోగులపై ఒత్తిడి పెరిగింది. అదనపు బస్సుల కోసం ఖాళీల భర్తీ అవసరం మరింత పెరిగింది. వీటి భర్తీతో ఏడాదికి రూ.100.80 కోట్ల మేర అదనపు భారం పడుతుందని సంస్థ కొద్ది నెలల క్రితం లెక్కలు కట్టింది. కారుణ్య నియామకాల్లో.. కండక్టర్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉండటంతో, ఆ పోస్టులకు ఆర్టీసీ ప్రతిపాదనలు పంపలేదని తెలుస్తోంది.

**ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికే భారీ నోటిఫికేషన్: పొన్నం**

టీజీఎస్‌ఆర్టీసీని కొత్త రక్తంతో బలోపేతం చేస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 3,035 పోస్టుల భర్తీకి అనుమతివ్వడంపై సీఎం రేవంత్‌రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు. 'తెలంగాణ ఆవిర్భవించాక ఆర్టీసీలో గత ప్రభుత్వం ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు. ప్రజారవాణా వ్యవస్థకు పెద్దపీట వేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీచేస్తోంది. మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన ప్రయాణికుల మేరకు కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం. వాటికి అనుగుణంగా నియామకాలు చేపడుతున్నాం' అని పొన్నం వివరించారు. త్వరితగతిన నియామకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని సంస్థ యాజమాన్యం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది.

# సీఎంతో పలు సంస్థల ప్రతినిధుల భేటీ

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నోకియా జర్మనీ ప్రతినిధి బృందం, హెటిరో గ్రూప్ ప్రతినిధి బృందం, ఇండియన్ పారాసైక్లింగ్ టీమ్ మంగళవారం వేర్వేరుగా కలిశాయి. ఆయా భేటీల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, హెటిరో గ్రూప్ ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు పార్థసారథిరెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పాల్గొన్నారు. నోకియా జర్మనీ బృందం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబును కూడా మర్యాదపూర్వకంగా కలిసింది. నోకియా గ్లోబల్ హెడ్ మార్టిన్, సేల్స్ హెడ్ మ్యాన్క్, గ్లోబల్ డైరెక్టర్ వెంకట్, రాజేష్, సీఎస్ రావు, పద్మజ తదితరులు ఉన్నారు.

# ఆడపిల్లల అదృశ్యంపై ప్రత్యేక సెల్



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

నుంచి ఐదేళ్లలో 30వేల మంది ఆడపిల్లలు అదృశ్యమైతే వైకాపా ప్రభుత్వం కనీసం ప్రెస్‌మీట్ కూడా పెట్టలేదు. పోలీసులూ స్పందించలేదు. ఆడబిడ్డలు దూరమై ఆ తల్లిదండ్రులు తల్లడిల్లారు. భీమవరానికి చెందిన ఓ బాలికను ప్రేమపేరుతో మోసపుచ్చి తొమ్మిది నెలల క్రితం తీసుకెళ్లారని ఓ తల్లి ఏడుస్తూ చెప్పారు. దీనిపై పరిశోధన చేయాలని విజయవాడ పోలీసులను కోరితే వెంటనే స్పందించారు. దర్యాప్తు చేసి బాలిక జమ్మూకశ్మీర్‌లో ఉందని 72 గంటల్లోపే గుర్తించారు. అక్కడి పోలీసుల సహకారంతో తీసుకొచ్చే ఏర్పాట్లు చేశారు. ఒక ప్రభుత్వం అనుకుంటే చేయగలదన్నదానికి ఇదో నిదర్శనం. హ్యాట్సాఫ్ ఏపీ పోలీస్. ఈ సమస్యపై ఏం చేయాలనే దానిపై మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తాం. తక్షణమే స్పందించేలా ప్రత్యేకసెల్ ఏర్పాటుకు ఆలోచన చేస్తాం" అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. కాకినాడలో పలు శాఖల అధికారులతో మంగళవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "వైకాపా ప్రభుత్వం అడ్డగోలుగా ప్రజల నుంచి పన్నులు వసూలు చేసినా స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వలేదు. ఆర్థికసంఘం నిధులూ దారి మళ్లించింది. పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తుల ఆర్థికపరిస్థితి సన్నగిల్లింది. సమస్యను మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్లి కార్యాచరణ రూపొందిస్తాం. ఉన్నతస్థాయి కమిటీ వేసి పంచాయతీల బలోపేతంపై దృష్టి సారిస్తాం. ఇసుక, మట్టి, గనుల తవ్వకాల నుంచి సీనరేజి.. రిజిస్ట్రేషన్లు, ఇతర పన్నుల ద్వారా పంచాయతీలకు రావల్సిన నిధులు గత ప్రభుత్వంలో అందలేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇసుక తవ్వకాలపైనే ఏడాదికి రూ.వెయ్యి కోట్లు రావాలి. ఐదేళ్లలో రూ.5వేల కోట్లు ఇవ్వాల్సి ఉన్నా స్థానిక సంస్థలకు రావల్సిన వాటా రాలేదు" అని చెప్పారు. ఏ శాఖ నుంచి స్థానిక సంస్థలకు ఎంత అందాలో పూర్తిస్థాయి నివేదిక 48 గంటల్లో ఇవ్వాలని కలెక్టర్ షాన్‌మోహన్‌ను ఆదేశించారు. అక్కడి పోలీసుల సహకారంతో తీసుకొచ్చే ఏర్పాట్లు చేశారు. ఒక ప్రభుత్వం అనుకుంటే చేయగలదన్నదానికి ఇదో నిదర్శనం. హ్యాట్సాఫ్ ఏపీ పోలీస్. ఈ సమస్యపై ఏం చేయాలనే దానిపై మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తాం. తక్షణమే స్పందించేలా ప్రత్యేకసెల్ ఏర్పాటుకు ఆలోచన చేస్తాం" అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. కాకినాడలో పలు శాఖల అధికారులతో మంగళవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "వైకాపా ప్రభుత్వం అడ్డగోలుగా ప్రజల నుంచి పన్నులు వసూలు చేసినా స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వలేదు. ఆర్థికసంఘం నిధులూ దారి మళ్లించింది. పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తుల ఆర్థికపరిస్థితి సన్నగిల్లింది. సమస్యను మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్లి కార్యాచరణ రూపొందిస్తాం. ఉన్నతస్థాయి కమిటీ వేసి పంచాయతీల బలోపేతంపై దృష్టి సారిస్తాం. ఇసుక, మట్టి, గనుల తవ్వకాల నుంచి సీనరేజి.. రిజిస్ట్రేషన్లు, ఇతర పన్నుల ద్వారా పంచాయతీలకు రావల్సిన నిధులు గత ప్రభుత్వంలో అందలేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇసుక తవ్వకాలపైనే ఏడాదికి రూ.వెయ్యి కోట్లు రావాలి. ఐదేళ్లలో రూ.5వేల కోట్లు ఇవ్వాల్సి ఉన్నా స్థానిక సంస్థలకు రావల్సిన వాటా రాలేదు" అని చెప్పారు. ఏ శాఖ నుంచి స్థానిక సంస్థలకు ఎంత అందాలో పూర్తిస్థాయి నివేదిక 48 గంటల్లో ఇవ్వాలని కలెక్టర్ షాన్‌మోహన్‌ను ఆదేశించారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం, జూలై 3,2024

## ఏడుపాయల ఆలయ కార్య నిర్వహణ అధికారిగా కృష్ణ ప్రసాద్



అక్షరవిజేత, పాపన్నపేట
తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రాశస్త్యం, ప్రసిద్ధి పొందిన ఆలయంగా అలరారుతున్న శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయ కార్యనిర్వాహణాధికారిగా డిప్యూటీ కమిషనర్ డి కృష్ణ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది.ఇక్కడ ఇంచార్జ్ గా విధులు నిర్వహించిన వినోద్ రెడ్డి వేములవాడ ఆలయానికి బదిలీ అయ్యారు. ఏడుపాయల ఆలయ ఈఓ గా కృష్ణ ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

## డంపింగ్ యార్డ్ ఉన్న, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఉన్న లేనట్టుగా గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం....







అక్షర విజేత నేలకొండపల్లి
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మంగాపురం తండా సాగర్ కెనాల్ మీద చెత్తచెదార్థం. వేస్తున్న సిబ్బంది

గ్రామపంచాయతీ ట్రాక్టర్ డంపింగ్ యాడ్ ఉండగా ఉన్న అన్ని వసతులు ఉన్న లేనట్టుగా గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అంటూ ప్రజలు వాపోతున్నారు.

రెక్కాడితే డొక్కాడని ప్రజలు తెల్లవారితే కూలి పనికి వెళుతుంటారు రైతులు పొలం కు,నీళ్లు పెట్టటానికి కోసం రాత్రి వేళల్లో వెళ్తుంటారు.

రైతులకు కూలీలకు దారిలో వెళ్లే ప్రజలకు కాలవ కట్టమీద పోసిన చెత్త గాలి కి కొట్టకొచ్చి రహదారి కి ఇబ్బందిగా కారముగా తయారైందని అంటున్నారు.

చీకటి పడ్డా వేళ ఈ సాగర్ కెనాల్ మీద మందు బాబులు మద్యం సేవించి గాజు బాటిల్స్ అక్కడ వదిలి పగలగొట్టి వెళుతున్నారు.

ప్రజలు తిరిగే రహదారిలో
గాజు పెంకులు పగిలి వచ్చి పోయే వారికి వెహికల్స్ కు
గుచ్చుకుంటూ వెహికల్స్ కి పంచర్ అయ్యి మేము నానా ఇబ్బందులకు గురవుతున్నామని, ప్రజలు తెలియపరుచున్నారు
గ్రామ పంచాయితీ సిబ్బంది వారు తక్షణమే చర్య తీసుకుని, ప్రజలకు వచ్చే పోయే సిబ్బందికి ఎటువంటి ఆటంకం కలగకుండా చర్య తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# బాన్సువాడలో మారుతున్న రాజకీయ సమీకరణలు..

## ఒకప్పుడు కాంగ్రెస్, మరొక అప్పుడు టిడిపి, ఇంకొకసారి బారాస.

అక్షర విజేత కామారెడ్డి బ్యూరో చీఫ్

శాసన సభాపతిగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టడంతో బాన్సువాడ గురించి చెప్పనవసరం లేదు.. బాన్సువాడలో రాజకీయ సమీకరణలు రోజురోజుకు మారిపోతూనే ఉన్నాయి. బాన్సువాడ నియోజకవర్గం మొట్టమొదటిసారిగా 1952లో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సంగం లక్ష్మీబాయి విజయం సాధించారు. అప్పటి నుంచి 1983 వరకు బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్కు కంచి కోటగా నిలిచింది. బోధన్ ప్రాంతానికి చెందిన శ్రీనివాసరావు 4 సార్లు కాంగ్రెస్ అభ్యర్థిగా బాన్సువాడ నుంచి విజయం సాధించారు . తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుంచి బాన్సువాడ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచి కోటగా నిలిచింది. 1983 నుంచి 2014 వరకు తెలుగుదేశం పార్టీకి బాన్సువాడ కంచుకోటగా మారింది. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం జరగడం 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయింది. ఉద్యమం సమయంలో తెలుగుదేశం పార్టీ లో ఉన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరఫున ఘనవిజయం సాధించి టిఆర్ఎస్ పార్టీకి బాన్సువాడ నియోజకవర్గం కంచు కోటగా మార్చారు. మొట్టమొదటిసారిగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో అప్పటి గులాబీ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు అప్పగించారు, రెండోసారి విజయం సాధించిన పోచారం కు అత్యున్నతమైన శాసనసభాపతి పదవి అప్పగించారు. రెండు పదవులకు న్యాయం చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, 2023 శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించినప్పటికీ, భారత రాష్ట్ర సమితి పార్టీ ఓటమికి పాలు కావడం, కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో కొలువుద్దీరడంతో 35గా బాన్సువాడ నియోజకవర్గానికి రా రాజుగా ఎదిగి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషిచేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ఒకేసారి డీలా పడిపోయారు. ఆయన వర్గం పూర్తిగా బయటకు రాకుండా ఉండిపోయారు. మూడు దశాబ్దాల కాలం పాటు బాన్సువాడ నియోజకవర్గం ప్రాతినిధ్యం వహించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి తన పార్టీ ఓటమి కావడంతో, బాన్సువాడ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. అత్యున్నతమైన పదవిని అనుభవించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయన రాజకీయ అనుభవం దృష్టిలో పెట్టుకొని పోచారం శ్రీనివాస్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా విధులు నిర్వహిస్తున్నప్పుడు కొడంగల్ జడ్పిటిసి సభ్యుడిగా రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. అప్పటినుంచి పోచారం కు, రేవంత్ రెడ్డి గురువుగా భావిస్తుంటారు పోచారం రాజకీయ అనుభవం దృష్టిలో పెట్టుకొని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఆయన ఇంటికి వెళ్లి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి తీసుకున్నారు. పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ లోకి చేరుకోవడంతో భారత రాక్షసమితి పార్టీకి నాయకత్వం లేకుండా పోయింది. కానీ బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఒకవైపు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం వర్గం మరొకవైపు మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం, ఇంకొక వైపు ఆగ్రో చైర్మన్ కాసుల వర్గాలుగా మారిపోయి, కాంగ్రెస్ కార్యకర్తలకు ఎవరి దగ్గరికి వెళ్తే ఎవరు ఏమనుకుంటారో అని బలైపోతున్నారు . ఈ నేపథ్యంలో కాసుల బాలరాజ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి తో స్నేహబంధం ఏర్పాటు చేసుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ముందుకు పోదామని కంకణ బద్ధులయ్యారు.

**బారస పార్టీ బాన్సువాడలో డీల**

బారస పార్టీకి బలమైన నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరికతో బాన్సువాడ నియోజకవర్గంలో భార స డీలపడింది . బారాసకు నాయకత్వం లేక ఆ పార్టీలో ఉన్న కొంతమంది కార్యకర్తలు, నాయకులు భాజపా, కాంగ్రెస్ లోకి చేరిపోతున్నారు. ఇదేవిధంగా కొనసాగితే బాన్సువాడలో బారాస కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. దీనిని దృష్టిలో పెట్టుకొని కెసిఆర్ బాన్సువాడకు బలమైన నాయకుడైన బాజిరెడ్డి గోవర్ధన్ పంపడానికి సిద్ధమౌతుంది.. బాజిరెడ్డి గోవర్ధన్ బాన్సువాడకు వస్తే బారాస కు బలమైన నాయకుడిగా ఎదిగే అవకాశాలు ఉన్నాయి. అంతేకాకుండా బారాస పార్టీని కాపాడుకునే వ్యక్తిగా నిలిచిపోతారు.

**భాజపాకు నాయకత్వ లే మీ.....**

బాన్సువాడ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న మాలాద్రి రెడ్డి ఆ పార్టీకి గుడ్ బై చెప్పి 2020లో భాజపాలు వచ్చేవి బాన్సువాడలో కని విని ఎరగని రీతిలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభతో బాన్సువాడ నియోజకవర్గంలో భాజపా బలం పుంజుకుంటున్న సమయంలో మాలాద్రి రెడ్డి భాజపాకు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోయారు. దీనివల్ల భాజపాకు నాయకత్వం కొరత ఏర్పడి బాన్సువాడలో భాజపా డీలపడుతుంది.

# కలిసి పని చేద్దాం... బాన్సువాడ ను అభివృద్ధి చేద్దాం

## బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం, ఆగ్రో చైర్మన్ బాలరాజు కలయిక

### బాన్సువాడలో బలపడుతున్న కాంగ్రెస్...

### మాజీ ఎమ్మెల్యే ఏనుగుల రవీందర్ రెడ్డి పరిస్థితి ఏమిటి?

అక్షర విజేత కామరెడ్డి బ్యూరో చీఫ్

బండ్లు ఓడలు.. ఓడలు బండ్లు అనే చందాగా బాన్సువాడలో రాజకీయం మారుతుంది. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి కొన్ని ఏళ్లుగా బాన్సువాడ పతంలో కుడి భుజంగా పనిచేసిన కాసుల బాలరాజ్, పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలయిక నచ్చక కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోయారు. కాంగ్రెస్ పార్టీ కాసుల బాలరాజుకు బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించింది, అంతేకాకుండా రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. పోచారం శ్రీనివాస్ రెడ్డి పై ఓటమి పాలయ్యారు . గ్రామ సర్పంచిగా, మార్కెట్ కమిటీ చైర్మన్గా, ఎంపీపీగా పదవులు చేపట్టిన కాసుల బాలరాజ్ మున్నూరు కాపు సామాజిక వర్గానికి బాన్సువాడ నియోజకవర్గంలో పెద్ద దిక్కుగా ఉంటూ ఒకవైపు సామాజిక వర్గాన్ని కాపాడుకుంటూ మరొకవైపు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుంటూ వస్తున్నారు . పోచారం శ్రీనివాసరెడ్డి వర్గానికి కాసులో బాలరాజు వర్గానికి పచ్చ గడ్డి వేస్తే బగ్గుమనే స్థాయి వరకు బాన్సువాడలో రాజకీయం చోటుచేసుకుంది. ఒకవైపు పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్గం, మరొకవైపు కాస్లో బాలరాజు వర్గం నువ్వా నేనా అనే తీర్లో పనిచేశారు. కొన్ని సంవత్సరాలుగా పోచారం శ్రీనివాస్ రెడ్డితో దూరంగా కాసుల బాల్రాజ్ ఉంటున్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో కాసుల బాలరాజు ను కాంగ్రెస్ పక్కకు పెట్టి బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎల్లారెడ్డి వలసవాది మూడు పార్టీలు మారిన ఏనుగుల రవీందర్ రెడ్డి కి అవకాశం కల్పించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి పై, ఏనుగుల రవీందర్ రెడ్డి ఓటమి పాలయ్యారు. కాసుల బాలరాజుకు రేవంత్ రెడ్డి సర్కార్ల ఆగ్రో చైర్మన్ నామినేట్ పోస్ట్ కేటాయించింది. కాసుల బాలరాజ్ కు, ఏనుగుల రవీందర్ రెడ్డి కి మధ్య సయోధ్య కుదరకపోవడంతో, కాసుల బాలరాజ్ ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికల్లో జూకల్ నియోజకవర్గాన్ని ఇన్చార్జిగా అధిష్టానం కేటాయించింది . అక్కడ తీవ్రంగా కృషి చేసి ఎంపీ గెలుపుకు బాలరాజు శ్రమించారు. మరొకక్క బాన్సువాడ నియోజకవర్గం లో బలమైన నాయకుడిగా ముద్ర వేసుకున్న మాజీ శాసనసభాపతి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పోచారం ఇంటికి వెళ్లి కండువా కప్పి కాంగ్రెస్లోకి ఆహ్వానించారు. ఈ విషయంలో ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం వ్యతిరేకించగా, కాసులో బాలరాజు వర్గం స్వాగతించింది. కాంగ్రెస్



పార్టీలోకి బలమైన నాయకుడు, మంచి అనుభవం గల రాజకీయ నేత అయిన పోచారం శ్రీనివాసరెడ్డి చేరికతో కాసుల బాలరాజ్ వర్గం సంతృప్తి చెందింది. మంగళవారం కాసుల బాలరాజ్ ఆయన వర్గం తో కలిసి పోచారం ఇంటికి వెళ్లి ఇద్దరూ కలుసుకున్నారు. కొన్నేళ్లు బాన్సువాడ నియోజకవర్గంలో ప్రత్యర్థులుగా ఉన్న వీరిద్దరూ బాన్సువాడలో కలుసుకోవడం కాంగ్రెస్కు శుభ సూచకం. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాసుల బాలరాజ్ కలుసుకొని ఒకరినొకరు అలింగణం చేసుకొని ఒకరినొకరు అభినందించుకున్నారు. వర్గ విభేదాలు లేకుండా కలిసిమెలిసి బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధికి కలిసి పనిచేద్దామంటూ ఇరువురు చర్చించినట్లు సమాచారం..

**ఏనుగు రవీందర్ రెడ్డి పరిస్థితి ఏమిటి..?**

ఇద్దరూ ప్రత్యర్థులైన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ సోమవారం ఒకరినొకరు కలుసుకొని పార్టీకి కృషి చేద్దామని ముందుకు వచ్చారు. ఏనుగు రవీందర్ రెడ్డి బాన్సువాడ లోనే ఉంటానని కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటానని భరోసా ఇచ్చి ఇక్కడనే ఉంటున్నారు. ఇప్పటివరకు ఏనుగు రవీందర్ రెడ్డి కి బాన్సువాడలో మంచి పట్టు సాధించారు. కానీ బాన్సువాడలో బలమైన నాయకుడిగా ఎదిగిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, మున్నూరు కాపు సామాజిక వర్గానికి బలమైన నాయకుడు ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ కలయిక పట్ల ఏనుగు రవీందర్ రెడ్డి పరిస్థితి ఏమిటని? నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## గుంతల మయంగా మద్దెల చెరువు రహదారి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు





అక్షర విజేత కామారెడ్డి బ్యూరో చీఫ్

మద్దెలచెర్వు గ్రామం నుండి పిట్ల%శీ% వెల్లె రహదారి దుస్థితి అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీలు ట్రాక్టర్లు వెళుతుండడంతో రోడ్డు ఈవిధంగా తయారు అయ్యింది అని గ్రామస్తులు వాహన చోదకులు తెలిపారు మద్దెల చెరువు రాగానే నరకయాతనా కనబడు తున్న దని వారూ వాపోయారు ఇప్పటి కైన సంబధిత అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలుకోరుతున్నారు అధికారులు మొరం వేసి వెళుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు వేస్తే సిసి రోడ్డు వేయాలని ప్రజలు వాహన చోదకులు డిమాండ్ చేశారు

## కొమురవెల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన లింగంపల్లి రాజు గౌడ్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన గౌడ సంఘం




అక్షర విజేత, కొమురవెల్లి:

కొమురవెల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ లింగంపల్లి రాజు గౌడ్ సార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కొమురవెల్లి మండల గౌడ సంఘ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొమురవెల్లి మండల అధ్యక్షుడు మెరుగు కృష్ణ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పచ్చిమట్ల స్వామి గౌడ్, ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, జాతీయ ఉపాధ్యక్షుడు ముత్యం నర్సింలు గౌడ్, రాష్ట్ర నాయకులు బత్తిని నర్సింలు గౌడ్, ముత్యం పరుశురాములు గౌడ్, ఆంజనేయులు గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, ఎల్లం గౌడ్, శ్రీను గౌడ్, ప్రశాంత్ గౌడ్, మండల గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామకాలు చేపట్టాలని బీజేవైఎం వినతి పత్రం



అక్షరజేత, దేవరకొండ టౌన్

దేవరకొండ నిరుద్యోగ సమస్యల పరిష్కారానికై వెంటనే ఉద్యోగ నియామకాలు ప్రభుత్వం చేపట్టాలని బీజేవైఎం నాయకులు మంగళవారం దేవరకొండ ఎమ్మార్వోకు వినతి పత్రం అందించారు. పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ నిరుద్యోగుల సమస్యను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగ సమస్య ను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యా హక్కు చట్టం పైన గ్రామీణ ప్రాంత విద్యార్థులతల్లిదండ్రులకు అవగాహన కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం గా ఉందా...?

**కార్పొరేట్ బడులలో 25శాతం సీట్లు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం ...!**

**ప్రభుత్వం వీటి పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు...?**

**విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతుందా...?**

**వీటి పైన జిల్లా స్థాయిలో ఉన్న విద్యాధికారులు డీఈవోలు ఎందుకు చర్యలూ తీసుకోరు.....!**

**నిరుపేద గ్రామీణ విద్యార్థులు అంటే ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు లిఎందుకంత నిర్లక్ష్యం.....**

**పుట్ట భాస్కర్ తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్**

అక్షరం మీద కామరెడ్డి బ్యూరో చీఫ్

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ వ్యవస్థ బలోపేతం కోసం తెచ్చినటువంటి విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం కొన్ని నియమ నిబంధనలును చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుంది విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలలలో అలాగే కార్పొరేట్ పాఠశాలలలో 25% వరకు రిజర్వేషన్స్ ప్రకారం నిరుపేద గ్రామీణ విద్యార్థులకు సీట్లను కేటాయించవలసి ఉంది ఈ యొక్క నిబంధనను ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలలు కూడా పాటించడం లేదు.. దీనికి ముఖ్య కారణం విద్యా హక్కు చట్టంలో ఉన్నటువంటి ఈ నిబంధన పైన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు పూర్తిగా అవగాహన లేకపోవడమే ముఖ్య కారణం... 25% సీట్లలో కేవలం ఒకటవ తరగతిలో మాత్రమే ప్రవేశాలకు అనుమతి ఉంది ఒకసారి ఒకటో తరగతిలో జాయిన్ అయినటువంటి విద్యార్థి కొన్ని సంవత్సరాల వరకు అందులో ఉచితంగానే విద్యను అభ్యసించవలసి ఉంది..కానీ విద్యార్థులకు వారి యొక్క తల్లిదండ్రులకి ఈ యొక్క నిబంధన పైన ప్రభుత్వం ఎలాంటి అవగాహన కల్పించడం లేదు కావున అవకాశముండి కూడా విద్యార్థులు వారి యొక్క ఉచితంగా చదువుకునే హక్కును కోల్పోతున్నారు...! ఇలా ముందుగా కార్పొరేట్ పాఠశాలలో చదువుకోవాలనుకునే నిరుపేద విద్యార్థులు గవర్నమెంట్ ఉన్నటువంటి వెబ్సైట్ ద్వారా వారి యొక్క వివరాలను అందులో పొందుపరచుకోవాలి తరువాత వారికి వారి పరిధిలో ఉన్నటువంటి పాఠశాలల యొక్క పేర్లను ఆ వెబ్సైట్ చూపిస్తుంది. అందులో మీకు నచ్చినటువంటి పాఠశాలల యొక్క పేర్లను ఎంచుకోవాల్సి ఉంటుంది అందులో డ్రా పద్ధతి ద్వారా మీకు పాఠశాలను ప్రభుత్వం కేటాయిస్తుంది పాఠశాలను కేటాయించిన ప్రభుత్వం వారికి ఉచితంగానే వారి యొక్క విద్యను అభ్యసించవలసిందిగా నిబంధన ప్రకారం సూచిస్తుంది....! ఈ చట్టం వచ్చి చాలా సంవత్సరాలు అయినప్పటికీ



ఇప్పటివరకు ఎవరికి అవగాహన లేదు ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విద్యాహక్క చట్టం పైన విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలుగునాడు విద్యార్థుల సంఘం తరఫున నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను....!

# ప్రమాణానికి ఎందుకు రాలేదు?

**అబద్ధాపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు**

**కాంగ్రెస్ పార్టీని మంటగలపడానికి కొందరు ప్రయత్నం.**

**మంచి ఎమ్మెల్యే పేరును చెడగొడదామని చూస్తే ఊరుకునేది లేదు.**

**అధికార పార్టీ వారైనా సరే అవినీతికి పాల్పడితే శిక్ష తప్పదు.**

**ప్రమాణానికి సవాలు విసిరిన రా నీ ప్రత్యర్థులపై నిప్పులు చేరిగిన కాంగ్రెస్ నాయకులు**



అక్షర విజేత. రామాయంపేట

మెదక్ జిల్లా రామాయంపేట కాంగ్రెస్ నాయకుల గ్రూపు తగాదాలు, ప్రమాణాలు దేవాలయాల చుట్టూ తిరుగుతున్నాయి. పై స్థాయి నాయకులు వెనుక ఉండి చోటామోటా నాయకుల మధ్య తగాదాలు పెట్టి చోద్యం చూస్తున్నట్లు కనిపిస్తున్నది. వివరాల్లోకి వెళితే రామాయంపేటలో నాలుగు రోజుల నుంచి కాంగ్రెస్ నాయకుల గ్రూపుల మధ్య మట్టితో తారా స్థాయికి చేరింది. పొగరు మట్టి వ్యాపారం చేస్తున్నారని మరొకరు మట్టిని అమ్ముకుంటున్నారని పరస్పర ఆరోపణలు చేసుకోవడం జరిగింది దీని విషయంలో మేము రైతులకు మట్టిని సరఫరా చేస్తుంటే కొందరు తమను వచ్చి వాటా డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపించారు దానిపై సదరు ప్రత్యర్థులు తాము వాటా గాని డబ్బు గాని డిమాండ్ చేసినట్లయితే దేనికైనా సిద్ధమని బహిరంగ సవాల్ అంతేకాకుండా స్థానిక మహంకాళి దేవాలయం వద్ద తడిగుడ్డలతో ప్రమాణానికి ప్రత్యర్థులు రావాలని సమయం కూడా నిర్ణయించారు. అదేవిధంగా మంగళవారం ఉదయం పట్టణ కార్యదర్శి అల్లాడి వెంకటేష్, చిలుక స్వామి, వినయ్ సాగర్, సవాల్కు సిద్ధంగా ఉన్నారు. కానీ వీరు ఇచ్చిన 10 గంటల సమయానికి కానీ 11 గంటలకు కానీ అభ్యర్థులు రాకపోవడంతో వారే బట్టలు విప్పి మహాకాళి అమ్మవారుదేవాలయంలో తాము ఎలాంటి భాగం అడగలేదని డబ్బులు డిమాండ్ చేయలేదని ప్రమాణం చేసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇదంతా పార్టీని భ్రష్ట పట్టించడానికి కొందరు నడుము కట్టారని ఆరోపించారు మట్టిని ఒక రైతు పేరు మీద పర్మిషన్ తీసుకొని ప్రైవేట్ భూములు వేశారని ఆరోపించారు. అంతేకాకుండా చిన్న కారు సన్నగా రైతుల పొలాలకు వెళ్లవలసిన చిల్లర మట్టిని అమ్ముకోవడం ఏంటని ప్రశ్నిస్తే తమపై ఇలాంటి ఆరోపణలు చేయడం సహించమని దేనికైనా సిద్ధమని వారు హెచ్చరించారు. కౌన్సిలర్ చిలుక గంగాధర్ మాట్లాడుతూ నిజాయితీపరుడైన ఎమ్మెల్యే రోహిత్ రావు పేరు చెడగొట్టడానికి కాంగ్రెస్ పార్టీలో కొందరు ఇలాంటి సంఘటన పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఉంది కదా అధికారం వచ్చింది కదా అని ఎలాంటి పనులకైనా అవినీతికి పాల్పడితే సహించే లేదని ఆయన హెచ్చరించారు పార్టీ పేరు కొట్టడానికి ఎమ్మెల్యే పేరు నుంచి అడగటానికి ఇలాంటి పనులు చేస్తే ఎంతవరకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కొందరు వ్యక్తులు సర్పంచిగా ఉండగానే కుంటల స్వాధీనం చేసుకున్నారని వారు ఉండగానే ఇవన్నీ జరిగిన ఇప్పుడు మళ్లీ వారే ఆరోపణ చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. చైర్మన్ ప్రస్తుతం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలలో అతను అన్నగారైన పల్లె రామచంద్ర గౌడ్ ఒక వ్యతిరేక ప్రకటన ఇవ్వకపోవడం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీలోనే వ్యతిరేకమైన మాటలు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులపై మాట్లాడడం ఏంటని వాళ్ళు ప్రశ్నించారు పట్టణంలో పని ఆక్రమణలు రాజేంద్రనగర్ బాలాజీ దేవాలయం బంజరు దొడ్డి కబ్జాలకు గురైన ఎక్కడ ప్రకటనలు చేయకపోవడం ఇవన్నీ వీరి హయాములో జరిగి ఏవేవో భూకబ్జాలపై మాట్లాడడం అవివేకమని వీటన్నిటిపై విచారణ జరిపించాలని వారిని మంచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దోమకొండ యాదగిరి, కుమార్ సాగర్, చింతల స్వామి, విరాట్ తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలికి చెట్టు పడి ఇల్లు కూలిపోయిన ఏసన్న కుటుంబాన్ని పరమర్శించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకుడు డి. తిమ్మప్ప

అక్షర విజేత గద్వాల బ్యూరో

జోగులాంబ గద్వాల్ జిల్లా లోని మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో ఈదురు కాలికి చెట్టు పడి ఇల్లు కూలిపోయిన ఏసన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎల్కూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు. జడ్ పి చైర్మన్ సరితా తిరుపతయ్య ఆదేశాల మేరకు భాధిత కుటుంబాని పరామర్శించి, ఆ కుటుంబానికి ప్రభుత్వం తరపున కచ్చితంగా సహాయం చేస్తాం అని ఫోన్లో జడ్ పి చైర్మన్ సరితా మేడం భాదిత కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది.

అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డి. తిమ్మప్ప తన వంతు ఆర్థిక సహాయం భాదిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ మేడం గారు,కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ అయ్యా, వినోద్ కుమార్, సతీష్, తిమ్మన్న శేఖర్ అయ్యా, వినోద్ కుమార్, సతీష్, తిమ్మనగ్రామ యువకులు పాల్గొన్నాం ుకాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ అయ్యా, వినోద్ కుమార్, సతీష్, తిమ్మన్న గ్రామ యువకులు పాల్గొన్నారు







# దేవాదాయశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
భూపాలపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎండోమెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రావు, అసిస్టెంట్ కమిషనర్ సునీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ రావు, ఏఈ దుర్గాప్రసాద్, భూపాలపల్లి డివిజన్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీక్షా లో అధికారులతో నియోజకవర్గంలోని పలు దేవాలయాలపైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చర్చ జరిపారు. ముఖ్యంగా రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయ అభివృద్ధి, చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలోని నాపాక ఆలయ అభివృద్ధితో పాటు పలు దేవాలయాల అభివృద్ధికి సంబంధించి చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నదని, అందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు సూచించారు.

# స్వామి వివేకానంద జాతీయ అవార్డు అందుకున్న కూరెళ్ళ రామకృష్ణ చారి



అక్షర విజేత దేవరకొండ రూరల్ :-
దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన కూరెళ్ళ రామకృష్ణ చారి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ కార్యవర్గ సభ్యులు గా ప్రస్తుతం ,గత 20 సంవత్సరాల నుంచి బీసీ, స్వర్ణకారుల, సిద్ధ సమాధి యోగ,సామాజిక ఉద్యమాలు చాలామంది పేదలకు ఆర్థిక చేయూత, కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ,అన్నదాన కార్యక్రమాలు మరియు వివిధ సామాజిక సేవలో చేసినందుకుగాను గుర్తించి జూన్ 25 వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి బహుజన వెస్టర్న్ రైటర్స్ ఏడవ రాష్ట్రస్థాయి సమావేశం సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ వారు అందించే అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ గారి చేతుల మీద అందుకున్నారు. అవార్డును సెలక్షన్ చేసిన రాష్ట్ర సెలెక్టెడ్ కమిటీ మెంబెర్ సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి 200 మంది డెలిగేట్స్ హాజరయ్యారు. బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేను మరింత ఉత్సాహంతో సామాజిక ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు చేరువై అన్ని వర్గాలను కలుపుకొని పోయి సేవ చేశానని తెలిపారు.



# రేవంత్ రెడ్డి మొండి వైఖరిని విడనాడాలి

**నిరుద్యోగులకు అన్యాయం చేస్తే కెసిఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుంది**

**మెగా డిఎస్సి ని వెంటనే నిర్వహించాలి**

**గ్రూప్ -2, గ్రూప్-3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి**

**ఉద్యోగ క్యాలెండర్ ను వెంటనే ప్రకటించాలి**

**బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్, బిజెపి వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు**





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
25 వేల తో మెగాడీఎస్ ని వెంటనే నిర్వహించాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్, బిజెపి పార్టీ వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు అన్నారు. సోమవారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరుద్యోగ సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. నిరుద్యోగులను విస్మరిస్తే కెసిఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరఫున నిరుద్యోగుల తరఫున బీజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉందని పేర్కొన్నారు. నియంతృత్వ పోకడలకు పోతే సహించే పరిస్థితిలో తెలంగాణ యువత లేదని హెచ్చరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొండి వైఖరిని విడనాడి నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలని అన్నారు. గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 25 వేల టీచర్ పోస్టులతో మెగాడీఎస్ ని నిర్వహించాలని, ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్ ఫోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలని అన్నారు. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కేటాయించాలని పేర్కొన్నారు. పోలీస్ కానిస్టేబుల్ నియామకల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో నెంబర్ 46 ను వెంటనే రద్దు చేయాలని, జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అనిల్ యాదవ్, జిల్లా జనరల్ సెక్రెటరీ కార్తీక్, సాయి, జగన్నాథ్ రెడ్డి, వెంకట్, పార్టీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, నరోత్తం రెడ్డి, ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, శరణ రెడ్డి, మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి, పడిగళ్ళ రాజు, వివేక్, నరేష్, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

# పంటలు పండించే రైతులు దేవుడితో సమానం





**మన దేశం 70శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉంది**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
పంటలు పండించే రైతులు దేవుడితో సమానమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జై అన్నారు. మంగళవారం నవాబ్ పేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో రైతు భరోసా పథకం పై రైతుల నుండి ముఖాముఖి ద్వారా పలు సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఏఏ పంటలను ఎక్కువగా పండిస్తారని, పంటలు పండించే క్రమంలో పలు సమస్యల పైన రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...మన దేశం 70 శాతం వ్యవసాయం పై ఆధారపడి ఉందన్నారు. రైతుల నుండే నేరుగా సమస్యలు తెలుసుకోవడానికి గ్రామాలను సందర్శిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు రైతులకు చేరాలన్న సదుద్దేశంతో రైతుల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని ఆయన అన్నారు. కూరగాయ పంటలు పండిస్తున్న రైతుల రవాణా సౌకర్యం లేక సరి అయిన సమయంలో మార్కెట్ కు తరలించలేక పోతున్నామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, రవాణా సౌకర్యం కోసం తన వంతు సహాయం చేస్తానని రైతులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు.

**నవాబ్ పేట్ మండలాన్ని వెజిటేబుల్ జోన్ గా ప్రకటించాలి :**

వ్యవసాయ రైతులు రైతు భరోసా ను వాస్తవ రైతులకు అందేలా చూడాలని, రైతు భరోసాతో పాటు ఎరువులు, విత్తనాలను సబ్సిడీలో అందించాలని కలెక్టర్ కు విన్నవించారు. నవాబ్ పేట్ మండలాన్ని వెజిటేబుల్ జోన్ గా ప్రకటించి పండించిన పంటలను మార్కెట్ కు తరలించేందుకు వీలుగా రవాణా సౌకర్యం కల్పించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ల ద్వారా రైతులకు డ్రిప్, స్ప్రిక్లర్లకు సబ్సిడీలు కల్పించాలని రైతులు కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించి తదనుగుణంగా సంబంధిత పంటలు వేసేందుకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని రైతులు కోరారు. రైతు భరోసా పై రైతుల అభిప్రాయ సేకరణలో భాగంగా పీఏసిఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి, జిల్లా సహకార అధికారి ఈశ్వరయ్య, తహసిల్దార్ జయరాం నాయక్, ఎంపీడీవో అనురాధ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, పిఏసిఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# దేవరకొండ వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం

అక్షరవిజేత, దేవరకొండ టౌన్

దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఫాస్ట్ సెక్రెటరీ ఏర్వ కృష్ణయ్య 62 జన్మదినాన్ని పురస్కరించుకొని. వృద్ధాశ్రమంలో అన్నదానం చేసి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రెసిడెంట్ కూరెళ్ల కృష్ణమాచారి, సెక్రటరీ మాకం మహేష్, కోశాధికారి నామ దామోదర్ మాట్లాడుతూ.. కృష్ణయ్య మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహేష్, కోశాధికారి నామ దామోదర్ మాట్లాడుతూ.. కృష్ణయ్య మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. చంద్రమౌళి, సంధ్యా రెడ్డి, ఎల్లయ్య, శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బిజెపి నేతలు అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమం ప్రారంభించారు



అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమాన్ని మంగళవారం ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని ఉన్న అప్పలపాలెం గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్,ఉపాధ్యక్షులు ఉమ్మడి వెంకట్రావు,అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం జిల్లా ఇన్చార్జ్ పైల సుభాష్ చంద్రబోస్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లు నాటడం వల్ల పర్యావరణంలో వ్యర్థ వాయువులు తగ్గి ఆరోగ్యకరమైన వాయువు మన చుట్టూ ఏర్పడుతుందని పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు. అంతేకాకుండా అమ్మ పేరుతో ఒక మొక్క నాటితే ఆ మొక్కను అమ్మలాగా ప్రేమతో చూసుకుంటారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముచ్చి అప్పలరాజు, పైన అయ్యప్ప, కర్రోతు రాము,రెడ్డి లావరాజు, భజంతుల మణి,దొంతంశెట్టి శైలజ, కొల్లేపర సురేంద్ర, చింతల పాండవులు,పొన్నాడ సత్తిబాబు,వాగు రమేష్, గండేటి వేణు,సిరిపురం సత్తిబాబు, తదితర బిజెపి కార్యకర్తలు,అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలను తీర్చాలంటూ ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించిన బీజేవైఎం మండల శాఖ

### బీజేవైఎం మండల అధ్యక్షులు చెంగల సురేష్



అక్షర విజేత వర్ధన్నపేట
వర్ధన్నపేట. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర యువమోర్చా శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలు తీర్చాలంటూ వర్ధన్నపేట బీజేవైఎం మండల అధ్యక్షులు చెంగల సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్ మాట్లాడుతూ నీళ్ళు - నిధులు నియామకాలుఅంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం. గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుంది. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బి జె వై ఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. కావున మీరైనా ఈ నిరుద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ గారి వద్దకు తీసుకెళ్ళమని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేస్తున్నాం అని అన్నారు.



## దేవరకొండ మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాను యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ఎమ్మెల్యే మాట్లాడుతూవిద్య,వైద్యం,ఎలక్ట్రానిక్,సాగునీరు పై అధికారులు తప్పకుండా దృష్టి సాదించాలి.
ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొంటాను.
ప్రజా ప్రతినిధుల స్థానంలో అధికారులే బాధ్యత వహించాలి
అనంతరం ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జెడ్పిటిసి, ఎంపీటీసీ, కో ఆప్షన్ సభ్యులు నేడు పదవి విరమణ పొందుతున్న సంధర్భంగా శాలువా కప్పి, మెమోంట్ లను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ సంతోష్ కిరణ్ కుమార్,ఎంపీపీ జాని యాదవ్, వైస్ ఎంపీపీ శుభాష్, జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా నర్సింహా, పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,సిరంథాస్ కృష్ణయ్య, ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం పార్టీ శిక్షణ తరగతు లకు సహకరించిన మండల ప్రజలకు దాతలకు పేరుపేరునా ధన్యవాదములు శెట్టిపల్లి సత్తిరెడ్డి



అక్షర విజేత, కొమురవెల్లి: జూన్ 30 జులై 1 తేదీలలో కొమురవెల్లి మండల కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు సహకరించిన మండల ప్రజలకు దాతలకు సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కమిటీ కృతజ్ఞతలు తెలియజేస్తుంది. మంగళవారం రోజున కొమురవెల్లి పార్టీ ఆఫీసులో జరిగింది ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేసె ఉద్యమాలలో మీరంతా భాగస్వాములై సిపిఎం పార్టీ ఉద్యమాలకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, అత్తిని శారద, తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, నీల శీను, బక్కిలి బాలకిషన్, సార్ల యాదయ్య, రవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ సమావేశం చూస్తుంటే ఏదో వి, విఐపి సమావేశం అనుకుంటున్నారు కదూ...!



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో చీఫ్
ఈ సమావేశం చూస్తుంటే వి వి ఐ పి సమావేశం అనిపిస్తుంది కదూ... మీరు అలా.. అనుకుంటే పప్పులో కాల్ వేసినట్లే. టేబుల్ మీద ఎవరి వారికి సంబంధించిన వాటర్ బాటిల్, చూస్తే నిజంగానే వి,విఐపి సమావేశం అనుకోవడం తప్పు ఏం లేదు., కానీ దీంట్లో ఒక్క ముఖ్య విషయం విద్యార్థుల తల్లిదండ్రులు, పాలకులు చూడాల్సిన బాధ్యత ఒకటి ఉంది. అది ఏందో మనం వివరాల్లోకి వెళ్దాం... ప్రభుత్వ కొన్ని గురుకుల పాఠశాలలో విద్యార్థులు, విద్యార్థినీలు తాగడానికి శుద్ధ జలాలు లేక బోర్ నీటిని తాగుతున్నారు.. కానీ అదే పాఠశాలలో చదువు నేర్పుతున్న గురువులు.. మాత్రం ఇంటి నుంచి ఇలా ,బాటిల్లో శుద్ధి జలాలు తీసుకొని తాగుతుంటే.. విద్యార్థులు మాత్రం బోరు నీళ్ళ త్రాగాల్సిన పరిస్థితి నెలకొంది. సోమవారం జూకల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతవు గురుకుల పాఠశాల ల పనితీరుపై, మద్నూర్ మండలం పెద్ద ఎ క్లారా సాంఘిక గురుకుల పాఠశాలలో, జూకల్ నియోజకవర్గం చెందిన గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్తో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సమీక్ష సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు, వారు త్రాగడానికి ఇంటి నుంచి తెచ్చుకున్న వాటర్ బాటిళ్లు ఏకంగా టేబుల్ పైనే పెట్టి తాము శు ద్ధి జలాలు తాగుతున్నామని చూపెట్టుకోవడానికో,, ఎందుకో గాని.. ఇలా ఎమ్మెల్యే సమీక్ష సమావేశంలో, ఎమ్మెల్యే సాక్షిగా టేబుల్ పై ఉపాధ్యాయులు తెచ్చుకున్న బాటిళ్లు దర్శిమిచ్చాయి. ఒకవైపు ఎమ్మెల్యే సమీక్ష నిర్వహిస్తుండగా, మరొకవైపు ఓ ఉపాధ్యాయుడు ఎమ్మెల్యే ముందు కూర్చుండి ఫోన్లో మాట్లాడుతున్న దృశ్యాలు మన దినపత్రిక రాష్ట్ర ప్రతినిధి తన కెమెరాలు బంధించారు. టేబుల్ పై ఉన్న ఉపాధ్యాయులు తెచ్చుకున్న వాటర్ బాటిల్లను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏమో బోరు నీళ్లు, ఉపాధ్యాయుకేమో ఇంటి నుంచి తెచ్చుకున్న శుద్ధి జలాల అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు .

## గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి.

గ్రూప్ - 2, గ్రూప్ - 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను వాయిదా వేసి చేసి నూతన తేదీలను ప్రకటించాలి.అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటాయించాలి. పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న . జీవో నెంబర్. 46ను వెంటనే రద్దు చేయాలి. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి అని బీజేవైఎం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలలో 100శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కృషి చేయాలి

### జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్ శంకర్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ఇంటర్మీడియట్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం గా ప్రిన్సిపాల్స్ ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ అన్నారు. సోమవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయం లో నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధి ద్వారానే లక్ష్యాలను సాధించడం సాధ్యమవుతుందని అన్నారు.ప్రతి విద్యార్థి తెలుగు అకాడమీ పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలని అన్నారు. అకాడమీ పుస్తకాలు చదివే విద్యార్థులే పోటీ పరీక్షలలో రాణిస్తారని అన్నారు. బ్యాక్ లాగ్ సబ్జెక్టులు ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించాలని అన్నారు. వార్షిక పరీక్షల ఫలితాలను కళాశాలల వారీగా సమీక్షించి పలు సూచనలు చేసారు. విద్యార్థులకు ఎప్ సెట్, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసినప్పుడే వారు భవిష్యత్తులో రాణిస్తారని అన్నారు. ఈ సమావేశం లో ప్రిన్సిపాళ్ళు తమ కళాశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా ఇంటర్ విద్యాధికారికి వివరించారు. ఈ సమావేశం లో ప్రిన్సిపాళ్ళు రాజ్ మోహన్, చెన్నయ్య, నర్సింహా రెడ్డి, కుమార స్వామి, శోభా రాణి, సురేశ్వర స్వామి, మంజుల, నర్సిములు కార్యాలయ సిబ్బంది వినోద్, సలీమా బేగం ఇందిరమ్మ పాల్గొన్నారు.

## భక్తిరత్న జాతీయ పురస్కారాన్ని తల్లిదండ్రులకు అంకితమిచ్చి

### తన ప్రేమను చాటుకున్న రామకోటి రామరాజు



అక్షర విజేత గజ్వేల్
25 సంవత్సరాల నుండి చేస్తున్న అధ్యాత్మిక కృషి పట్టుదలకు గాను భక్తిరత్న జాతీయ పురస్కారం పొందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు తన జన్మకు కారణమైన కన్న తల్లిదండ్రులకు అంకితమిచ్చాడు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ నేను ఉన్నత శిఖరాలకు ఎదిగానంటే దానికి మూల కారణం నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులే అని అన్నారు. ఎన్ని కష్టాలోచ్చిన రామనామాన్ని వదలకు అని ఉపదేశించిన నా మొదటి దైవాలు నా తల్లిదండ్రులే అన్నారు. అందుకే ఈ భక్తిరత్న జాతీయ పురస్కారాన్ని నా తల్లిదండ్రులకే అంకితం అన్నారు. తన కుటుంభ సభ్యులతో భక్తిరత్న వచ్చిన సందర్భంగా ఆనందాన్ని పంచుకున్నారు. ప్రొద్దున లేవగానే నా తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి పనులు ప్రారంభిస్తానని తల్లిదండ్రుల ఆశీస్సులు ఉంటే ప్రపంచంలో సాధించనిది ఏది లేదన్నాడు. కనిపించే దైవాలు తల్లిదండ్రులే అన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం, జూలై 3,2024
హైదరాబాద్

## పది ఎకరాల లోపు ఉన్న వారికి సాగు చేస్తున్న వారికి మాత్రమే రైతుబంధు అందించాలని ఏకగ్రీవ తీర్మానం



అక్షర విజేత నిజాంసాగర్


కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానంకామారెడ్డి నియోజకవర్గం లోని బిక్నూర్ మండల ఎంపీపీ కార్యాలయంలో ఇరిగేషన్. %=ఔా%. వైద్యాధికారులు విద్యాధికారులు విద్యుత్ అధికారులతో ఎంపీపీ గాల్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలి షబ్బీర్ మాట్లాడుతూ రైతుబంధు10 ఎకరాల లోపు ఉన్నవారికి వ్యవసాయం చేస్తున్న వారికి ఇవ్వాలని రైతుబంధు పై రాష్ట్రంలోనే మొదటిసారిగా కామారెడ్డి నియోజక వర్గంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన రెండవ మండల పరిషత్ ప్రజా ప్రతినిధులకు నాయకులకు ధన్యవాదాలు ప్రైవేట్ విద్యాలయాల్లో ఫీజులపై మరియు ప్రభుత్వం నిబంధనలనుపాటించని పాఠశాలలపై కఠినంగా వ్యవహరించాలని కోరారుప్రభుత్వ విద్యాలయాలు మరమ్మతులు చేయాలని ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది వాటిని వెంటనే పూర్తి చేయాలి అన్నారు అందరికీ సకాలంలో బుక్స్, డ్రెస్ లు అందించాలన్నారు ఏ ఒక్క గ్రామంలో కూడా నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఏ గ్రామంలో అయితే నీటి ఎద్దడి ఉందో అక్కడ నీటి ట్యాంకర్లు పెట్టి నీటిని అందించాలన్నారు రైతులకు విత్తనాలు మరియు ఎరువులు కొరత లేకుండా చూడాలన్నారు ఈ సందర్భంగా భిక్నూరు మండల పరిషత్ సమావేశం ఇదే చివరి మండల సమావేశమైనందున ఎంపీటీసీలను ఎంపీపీలను సన్మానించారుప్రజలకు మంచి సేవ చేసి ప్రజల మధ్యలో ఉన్నవారు తిరిగి ప్రజాప్రతినిదులు ఎన్నికై వస్తారన్నారు.

## కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి సిఐటియు డిమాండ్



అక్షర విజేత ఆర్సి ఇంచార్జ్ జుక్కల్

కామారెడ్డి జిల్లా మద్నూర్. డోంగ్లి. బిచ్కుంద. జుక్కల్. మండలాల నుండి వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు. ఎస్. రమ. గారు హాజరై కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం. మధ్యాహ్న భోజన ఏజెన్సీకార్మికులకు. పదివేల వేతనం ప్రతి ఒక్కరికి ఇస్తామన్న హామీని నిలుకోవాలని. సమాన పనికి సమాన వేతనం. 26 వేల రూపాయలు ఇవ్వాలని. కార్మికుల. పెండింగ్ లో ఉన్న. వేతనాలు తక్షణమే ఇవ్వాలని. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పిఎఫ్. ఈఎస్ఐ. సౌకర్యాలు కల్పించాలని. పాఠశాలలలో వంటగది నిర్మించాలని. వంట చేసే పాత్రలు కొని ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులు ఇవ్వాలనిఎస్. రమ. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. సిఐటియు. జిల్లా కన్వీనర్. చంద్రశేఖర్. సిఐటియు. జిల్లా కమిటీ సభ్యులు. సురేష్ గొండ. ఎస్. వెంకట్ గౌడ్. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం. జిల్లా కార్యదర్శి. సరస్వతి. మద్నూర్ మండల అధ్యక్షురాలు. సుమన్ భాయ్. జుక్కల్ మండల అధ్యక్షులు. నరసింహులు. బిచ్కుంద మండల అధ్యక్షులు. కృష్ణ. డోంగ్లి. మండల అధ్యక్షులు. సాయిలు. కార్మికులు. కిరణ్. పండరి. ఫుల్ బాయ్. నాలుగు మండలాల. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులుపాల్గొన్నారు.



# పూటకో హామీ గంటకో నిర్ణయం..

### ఇది కాంగ్రెస్ తీరు...

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య



అక్షర విజేత గజ్వేల్:

పూటకో హామీ ఇస్తూ గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ గత ప్రభుత్వంపై నిందలు మోపుతూ కాలం గడపటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో పనిలేదని టిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దాచారం కనకయ్య విమర్శించారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దాచారం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 13 హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు భరోసా పేరుతో పథకాన్ని గాలికి వదిలేసి రోజుకో డ్రా మా తో సమస్య నుంచి ప్రజల దృష్టి మళ్లించే వ్యత్నం కాంగ్రెస్ తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. రైతు భరోసాలో రైతులకు కౌలు రైతులకు రూ. 15 వేల పెట్టుబడి సహాయం తక్షణమే అందించాలన్నారు.వ్యవసాయ కూలీలకు రూపాయలు 12,000 ఇవ్వాలని వరి పంట కు క్వింటాల్ కు రూ.500 బోనస్ ప్రకటించాలన్నారు. తెలంగాణ లో ప్రతి మండలానికి అధునాతమైన సౌకర్యాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇంటర్నేషనల్ స్థాయిలో ఉన్నంత పాఠశాలలను ఏర్పాటు చేసి ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు 18 ఏళ్ల పైబడి చదువుకునే ప్రతి మండలానికి ఎలక్ట్రి క్ స్కూటీని అందించాలన్నారు ఇవన్నీ అమలు చేయడం చేతకాక కాలయాపన చేస్తున్నారని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రజా పాలనపై దృష్టి సాధించాలని హితవు పలికారు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్న తీరు వాస్యస్పద%శీ%గా ఉందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 7 నెలలైనా సఫాయి కార్మికులకు వేతనాలు అందక గ్రామాల్లో బిచ్చమెత్తుకునే పరిస్థితి వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రైతులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నారని మండిపడ్డారు.

కాలేశ్వరం ప్రాజెక్టును తప్పు పట్టిన వాళ్లంతా ముక్కు నేలకు సూచించారు. మేడిగడ్డ రిపేర్లు పూర్తి ప్రణీతలో మొదలైన వరద అనే న్యూస్ ఆర్టికల్ ను %శ% లో షేరు చేశారు. నిన్నటిదాకా మేడిగడ్డ మేడిపండుల మారింది అసలు రిపేర్ చేయడం అసాధ్యమన్నారు. మరమ్మతులు చేసిన ఇక పనికిరాదన్నారు. ఇప్పుడు మరమ్మతులు పూర్తి చేయాలంటున్నారు . ఇది కాంగ్రెస్ పాలన..అని అన్నారు.మీకు దమ్ముంటే టిఆర్ఎస్ నుండి తీసుకున్న ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలని ఛాలెంజ్ చేశారు.

## ఇంటర్ విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం



అక్షర విజేత, మోర్తాడ్ : తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవనంలో ఇంటర్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు టి.వి.యు.వి. అకాడమీ ఎక్సెన్స్ అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టివియువి ఇంటర్ లో అధిక మార్కులు సాధించి ప్రతిభ కనిపించిన విద్యార్థులకు సన్మానం చేయడం జరిగిందని అన్నారు. అకాడమీ ఎక్సెన్స్ అవార్డులకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం చేతులమీదుగా ఇంటర్లో ప్రతిభ కనబరిచిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో ప్రతిభ గల విద్యార్థులకు సన్మానంతో పాటు ఉత్తమ సర్టిఫికెట్ అందజేశారు. సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా కళాశాల్లలో టాపర్లు నిలిచిన విద్యార్థులకు 4 సంవత్సరాలు గా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో ఉత్తమ అవార్డుల ప్రభుత్వ పాటు సన్మాన కార్యక్రమాలను చేస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నుంచి రాష్ట్రంలో నెం-1 ర్యాంకు సాధించిన అంకిత విద్యార్థిని అభినందించారు. జీవితంలో చదువును మధ్యలో ఆగిపోద్దు. ప్రయాణంలో ఇంటర్ విద్య మొదటి అడుగు. ప్రతి సంవత్సరం ఉన్నత చదువుల్లో ఇలాంటి అవార్డులను తీసుకోవాలని అన్నారు. నిరుద్యోగ సమస్యలు కోసం విద్యార్థులు ఉద్యమాలు చెయ్యాలి తప్ప ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయే విధంగా ఉద్యమాలు చెయ్యదని , నిరుద్యోగ సమస్యలు కోసం ఆమరణ నిరాహారదీక్ష చెస్తున్న మోతిలాల్ దీక్ష విరమణ చేయ్యాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. అలాగే తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ముదిరాజ్ విద్యార్థులు లక్ష్యాలతో చదివితే విజయం మి స్వతం అవుతుందని అన్నారు. డిఐఈఓ రవికుమార్ అవార్డులు తిసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ సుపరిండెట్ ప్రతిమారాజ్, మాట్లాడుతూ మహిళలు జిల్లాలో అధికంగా మహీళలు టాపర్లుగా నిలిచారని అన్నారు. విద్యార్థుల చదువు మధ్యలో డ్రగ్స్ మహమ్మారితో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ అడ్వకెట్ ఆశ నారయణ, టిజెయస్ జిల్లా ఇంఛార్జి లక్ష్మణ్ యాదవ్ టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ సింగ్, టివియువిజిల్లా ఇంఛార్జి నవీన్ టివియువి, జిల్లా కన్వీనర్ అజయ్, సుభాష్ సన్నీ, అజయ్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో ఫ్రీ హెల్త్ క్యాంప్ కార్యక్రమం

**-పాఠశాల పూర్వ విద్యార్థిని డాక్టర్ మౌనిక రెడ్డి ఆధ్వర్యంలో**

**- సుశ్రుత హాస్పిటల్ ,ఆర్మూరు వారి సారథ్యం లో ఫ్రీ హెల్త్ క్యాంప్**

**-అంతర్జాతీయ డాక్టర్స్ డే పురస్కరించుకొని పలు కార్యక్రమాలు**




అక్షర విజేత, మోర్తాడ్ : శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ఆర్మూరు పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థిని డాక్టర్ మౌనిక రెడ్డి (2001-02)బ్యాచ్, మోర్తాడ్ శిశు మందిర్ పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థి డాక్టర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఆర్మూరులో ప్రముఖ హాస్పిటల్ అయిన సుశ్రుత పిల్లల దవాఖానా మరియు జనరల్ హాస్పిటల్ వారి సారథ్యం లో డాక్టర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహణ చేయడం జరిగినది. శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో చదువుకొని సమాజంలో డాక్టర్లుగా తమ సేవలను అందిస్తున్న తాము చదువుకున్న పాఠశాలలో ఫ్రీ హెల్త్ క్యాంప్ ద్వారా కొంత మందికి అయినా అనారోగ్య సమస్యల పరిష్కారానికి కృషి చేసి ఉచిత మందులు అందించడం తమకు ఆనందంగా ఉందని డాక్టర్ మౌనిక రెడ్డి, డాక్టర్ గణేష్ రెడ్డిలు తెలియజేయడం జరిగినది. దాదాపుగా 300 మంది వరకు పిల్లలు పెద్దలు ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ నీ సద్వినియోగం చేసుకోవడం జరిగినది. వారికి ఉచిత మందుల పంపిణీ కూడా చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో పాఠశాల జిల్లా కార్యదర్శి రవినాథ్, ప్రభందన కారిణి కమిటీ అధ్యక్షులు వంశిక్రిష్ణ, జనార్దన్ కిరణ్, రవికాంత్, పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్, మేనేజ్మెంట్ భానుతేజ, అభిమన్యు, మాతజీలు సోనాలి, శైలజ, మంజుల, లత, వేద, నిహారిక, ప్రియాంక, ప్రత్యూష, సిందూజ, విద్యార్థిని విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ పాలకమండలి ఆత్మీయ వీడ్కోలు అభినందన సభ

### ఎంపీపీ అధ్యక్షురాలు చందన ప్రశాంత్ రెడ్డి



అక్షరవిజేత, పాపన్నపేట

పాపన్నపేట మండల ప్రజా పరిషత్ పాలక మండలి ఐదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా బుధవారం ఎంపీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు అభినందన సభ ఏర్పాటు చేసినట్లు పాపన్నపేట మండల పరిషత్ అధ్యక్షురాలు చందన ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మండల పరిషత్ పాలకమండలి మండలంలోని ఎంపీటీసీ సభ్యులు ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి విధిగా హాజరు కావాలని కోరారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# శిశు లింగ నిర్ధారణ నిషేధం



అక్షర విజేత మరిపెడ:- 100రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు లో సంకల్ప మహిళా సాధికారక కేంద్రంలో భాగంగా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం, పని చేసే చోట లైంగిక వేదింపులు, గృహ హింస, మిషన్ శక్తి పధకం, గురించి ప్రోగ్రాం ఆఫీసర్ బిందు శ్రీ అధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిందు శ్రీ , మెడికల్ ఆఫీసర్ రవికుమార్ , సి హెచ్ ఓ శాంత కుమారి , సూపర్వైజర్లు, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు మరియు మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ మహేశ్వరి, అరుణ, రాకేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ఫలితమే భీడికార్మికుల మూల వేతనాల పెంపు



అక్షర విజేత, మోర్తాడ్ : పోరాటాల ఫలితమే భీడికార్మికుల మూల వేతనాల పెంపు అని, పోరాటాల ఫలితంగా భీడియజమాన్యం మూలవేతనాలు పెంచుతు అగ్రిమెంట్ చేసుకున్నారని తెలంగాణ ప్రగతిశీల భీడి వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెమ్మ తెలియ జేశారు. మంగళవారం నాడు మోర్తాడ్ మండలం కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీడీ పరిశ్రమలలో పనిచేయుచున్న కార్మికుల అగ్రిమెంట్ నెల 30/4/24తో ముగిసినదని, నూతన వేతనల ఒప్పందం గురించి బీడీ కంపెనీ యజమానియాలతో డిమాండ్ చేయడంతో, లేటర్ ఇవ్వగా యాజమాన్యంలు అగ్రిమెంట్ చేసుకున్నారని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీడీ, కార్మిక సంఘాలు, కలిసి వేతన ఒప్పందకోసం చర్చలు జరిపయు దీని ప్రకారంగా బీడీలు చుట్టే కార్మికులకు వేతనం 4.25 పై పెంచినది, మొత్తం 1000 బీడీలకు మొత్తం కలిపి 49.98 పైసలు అయినది. బీడీ ప్యాకింగ్ కార్మికుల నూతనంగా 3650 నెలకు రూపాయలు, చేటన్, బట్టివారి, చెన్నివల, ట్రై ఫిల్లర్స్, క్లర్క్ కు 1700 పెంచినారు. ఈ వేతన ఒప్పందం బీడీ యజమానులు మరియు బీడీ కార్మిక సంఘాలు శాంతియుతంగా చర్చలు జరిపి పరిష్కరించడం అయినదని వారు తెలియజేశారు మే 1/24 నుండి ఈ నూతన ఒప్పందం అమలు కావాలని తెలంగాణ ప్రగతిశీల భీడివర్కర్స్ యునియన్ ఐఎఫ్టియు యూనియన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమున చిన్నక్క, లక్ష్మి, శశికళ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నూతన అధ్యక్షులుగా తీగల బోర్ర మల్లేష్, దుర్గి నవీన్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో గ్రామస్తుల సమక్షంలో గురువారం సుంకేట్ గ్రామ నూతన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. సుంకేట్ గ్రామ నూతన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా తీగల బోర్ర మల్లేష్, దుర్గి నవీన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కమిటీ అధ్యక్షులు తీగల బోర్ర మల్లేష్, దుర్గి నవీన్ గౌడ్ లు తమను గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు నాయకులకు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. నూతన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన బుర్ర మల్లేష్, దుర్గి నవీన్ గౌడులను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, మాజీ గ్రామవృద్ది కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు నూతన అభ్యర్థులను ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు, తెలియజేశారు.

# తలసిల్దార్ కు బీజేవైఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నీళ్లు, నిధులు, నియామకాల కోసం అనేకమంది విద్యార్థి నిరుద్యోగులు, ఉద్యమాలు చేసి జైలు పాలు అయి తెలంగాణ సాధించుకుంటే, తెలంగాణ పోరాటాల ద్వారా ఏర్పడ్డ తెలంగాణ సుమారు పది సంవత్సరాలు దాటితే నిరుద్యోగుల ఆశలు మాత్రం అడియాసలు అయినాయి గత ప్రభుత్వం అదే ధోరణితో నిరుద్యోగులను పట్టించుకోలేదు. ఉద్యోగాలు ఇవ్వలేదు యువకులను నిర్లక్ష్యం చేసింది. బిఆర్ఎస్ ప్రభుత్వంపై విసుగు చెందిన నిరుద్యోగులు ఆ ప్రభుత్వాన్ని పాతర వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చింది. ఈ ప్రభుత్వం కూడా అదే రకంగా మోసం చేస్తూ కాలయపాన చేస్తుంది. నిరుద్యోగుల పక్షాన విజయవయం ఉద్యమాన్ని నిర్మాణం చేస్తుంది. నిరుద్యోగుల యువకుల పక్షాన పోరాటానికి సిద్ధమయింది. డిమాండ్లను పరిష్కరించే వారికి ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తాం. డిమాండ్స్ గ్రూప్ వన్ ఫిలిమ్స్ లో 1:100 ప్రకారం క్యాబిలిపై చేయాలి, గ్రూప్-2,3 నోటిఫికేషన్ లో అదనంగా పోస్టులను పెంచాలి, 25 వేల టీచర్ పోస్టులలో మెగా డిఎస్సీ నిర్వహించాలి ప్రస్తుత డిఎస్సీ తేదీనీ వాయిదా వేసి నూతన తేదీలను ప్రకటించాలి, అన్ని నియామకాల్లో మహిళ అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కేటాయించాలి, పోలీస్ కానిస్టేబుల్ నియమాకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో న%శీ%. 46ను వెంటనే రద్దు చేయాలి, జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి, ఈ యొక్క అంశాలపై మంగళవారం మండల తలసిల్దార్ బీజేవైఎం మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్ మండల అధ్యక్షులు బండారి రాజశేఖర్ వెంకటేష్ బాలుగౌడ్ నందవంశీ దినేష్ బుచ్చేశ్వర్ శివ రాయుడు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి చేస్తే మళ్లీ గెలిపిస్తారు.

**ఎంపీటీసీల వీడ్కోలు సమావేశం**

**పదవి పోయిన ప్రజలకు సేవ చేయండి**

**ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



అక్షర విజేత ,తాండూరు

వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం ప్రజలకు మంచి చేసే ప్రతినిధులుగా మళ్లీ గెలుస్తారని ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి ఎమ్మెల్యే బుయ్యన్ని మనోహర్ రెడ్డిలు అన్నారు. సోమవారం తాండూర్ మండల ఎంపీపీ అనిత గౌడ్ అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించారు.అనంతరం ఈనెల 4వ తేదీన ఎంపీటీసీల పదవీకాలం ముగియనున్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఎంపీటీసీలకు జ్ఞాపకార్థంతో శాలువాలు పూలమాలలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిత్యం ప్రజలలో ఉండి వారికి మంచి చేస్తే మళ్లీ సర్పంచులు ఎంపిటిసిలుగా గెలిపిస్తారని గత ప్రభుత్వం స్థానిక సంస్థలకు పట్టించుకోలేదని. కాంగ్రెస్ ప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలోపేతం చేస్తానన్నారు. బిసి కుల గణ వలన సర్పంచు. ఎంపీటీసీల రిజర్వేషన్లు మారే అవకాశం ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ 6 గ్యారెంటీలు అమలు చేస్తానన్నారు. ఇప్పటికీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గృహ చిత్తూర్ కింద 2 యూనిట్లు లోపు కరెంట్ బిల్లు ఉన్న వారికి జీరో బిల్లులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీసీపీ, డైరెక్టర్ సంఘం రవి గౌడ్, ఎంపీపీ అనిత గౌడ్, ఎంపీపీ స్వరూప రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు శంషోద్దిన్, ఎంపీటీసీలు రవిచిందే, సంపత్ కుమార్, రాజ్ కుమార్, శివకుమార్, శాంత కుమార్, స్వరాజమ్మ, సుశీలమ్మ, శ్యామల, రత్నమాల, సమ్మ, సీత భాయ్, నాయకులు వడ్డే శ్రీనివాస్, ఎస్ పందరి మేఘనాథ్ గౌడ్, విజయలక్ష్మి, వెంకటేశం, శ్రీనివాస్ గౌడ్ లు ఉన్నారు

# చెట్టును ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

## వికారాబాద్ పట్టణ సిఐ నాగరాజు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

చెట్టును ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడని వికారాబాద్ పట్టణ సిఐ నాగరాజు అన్నారు. మంగళవారం పట్టణ సిఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం సొప్పరి సుదర్శన్ తండ్రి నర్సిములు (45) కొడుకు సొప్పరి తరుణ్ కుమార్ (21) సోమవారం వికారాబాద్ కు వచ్చి పని పూర్తి చేసుకొని తిరుగు ప్రయాణంలో తన స్నేహితుడిని గ్రామంలో దింపి తన స్వగ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో, తాను నడుపుతున్న యమహా ఎఫ్ జెడ్ టీఎస్07 ఈ ఏ 9898 గల ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టును ఢీ కొనడంతో అక్కడికక్కడే మరణించినాడని పేర్కొన్నారు. ఇది గమనించిన పులుమద్ది గ్రామస్తులు, ఫిర్యాదుదారునికి సమాచారం ఇవ్వగా, సోమవారం రాత్రి 2గంటలకు వెళ్ళి చూడగా సొప్పరి తరుణ్ విగత జీవుడిగా పడి ఉన్నాడని,ఫిర్యాదు చేయగా ఇట్టి ఫిర్యాదుపై నూతన చట్టం సెక్షన్ 106(1), బి.ఎన్. ఎస్.(భారతీయ న్యాయ సంహిత) 2023 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

# కార్యకర్తలకు అండగ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం 2 లక్షల ఇన్సూరెన్స్

**కార్యకర్త మరణం తొ కుటుంబానికి 2 లక్షల చెక్కు అందచేసిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి**




అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

కౌడిపల్లి మండలం కొట్టాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కొడగన్ల ప్రభాకర్ ప్రమాదవశాత్తు 3 నెలల క్రితం మరణించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వంలో భాగంగా మృతుని భార్య కరుణకి 2 లక్షల చెక్కును నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఎవరు ఆర్థికంగ నష్టపోకూడదని బి ఆర్ ఎస్ నేత కేసీఆర్ ఆలోచనతో కార్యకర్తలకు ఇన్సూరెన్స్ ఏర్పాటు చెయ్యడం కరకర్తలకు మేలు జరిగిందనితెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను ఆదుకోవడంలో ముందుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో బారాసా పార్టీ సీనియర్ నాయకులు మన్సూర్, జెడ్పీటీసీ కవిత అమర్ సింగ్, పార్టీ మండల అధ్యక్షులు సార రామా గౌడ్, ఎల్లమయ్య, గుంజరి ప్రవీణ్, స్వప్న కిషోర్ గౌడ్, బెంది రమేష్, బాగి పద్మయ్య, సార ప్రతాప్ గౌడ్, రవిసాగర్, నర్సాపూర్ పట్టణ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నయీం ఉద్దీన్, సత్యం గౌడ్, తొంట వెంకటేష్ , సూరారం నర్సింలు, షేక్ హుస్సేన్, మొహమ్మద్, రింగుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వయోజనులకు బిసిజి టీకాలపై వైద్య సిబ్బందికి శిక్షణ



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలంలోని కిషన్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున వయోజనులకు బీ.సీ.జి. టీకాలపై వైద్య సిబ్బందికి, ఆశా వర్కర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సంతోష్ విచ్చేసి టీకాలపై శిక్షణ నిర్వహించి అనంతరం మాట్లాడారు. ఇప్పటివరకు చిన్న పిల్లలకు ఈ టీకాలు వైద్య సిబ్బంది ఇచ్చే వారని, 2025 సంవత్సరం వరకు టిడిపిని నిర్మూలించడమే లక్ష్యం దిశగా ముందుకు అదేవిధంగా ఆగస్టు నుండి 60 సంవత్సరాలు నిండిన వారికి, పొగ తాగేవారికి, డయాబెటిక్ తో బాధపడే వారికి, పోషక హారంతో బాధపడే వారికి ఈ టీకాల వ్యాక్సిన్ ఇచ్చేందుకు ముందస్తుగా టీకాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని డాక్టర్ సంతోష్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కిషన్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ స్రవంతి, జిల్లా టిబి కోఆర్డినేటర్ రవి గౌడ్, ఎం.పి.హెచ్.ఎస్ వాణి, ఎం.ఎల్.హెచ్ పి.వందన, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS

విజేత

బుధవారం, జూలై 3,2024

హైదరాబాద్

## ఇబ్బందులు లేకుండా మంచినీటి సరఫరా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



అక్షర విజేత పటాన్చెరు

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీకి మంచినీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన విధంగా ప్రతి కాలనీకి మంచి నీటిని విడుదల చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో ఐదు భారీ రిజర్వాయర్లు నిర్మించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందని తెలిపారు. నూతన కాలనీలకు సైతం మంచినీటిని అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, %=శీ% వెంకట్రామయ్య, హెచ్ఎండబ్ల్యూఎస్ %+వీ% నారాయణ, %ూజు% అమిరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలంలోని కిషన్ నగర్ గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం బాల్కొండ పోలీస్ స్టేషన్ కు వెళ్లి నూతనంగా బాల్కొండ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన యాసిన్ అరపత్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిషన్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనికరపు గంగాధర్, డిసిసి డెలిగేట్ మండల ఉపాధ్యక్షులు తమ్మె కపిల్ కుమార్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్క రాజలింగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల నరేష్, షైనీ నగేష్, సిలువేరి లక్ష్మీనారాయణ, రవికుమార్, బ్రహ్మదండి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యను పరిష్కరించాలని తహసిల్దార్ కు వినతి పత్రం



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణ తాసిల్దార్ కార్యాలయంలో భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షులు మొగిలి మహేష్ నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని చొప్పదండి తహసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల పురం మండల అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపిటిసిలు తోటకోటేష్ గొర్లగట్టయ్య, సీనియర్ నాయకులు సింగిరెడ్డి కిట్టు గౌడ్ భూమిరెడ్డి మధుసూదన్ రెడ్డి దొంతసారపు సంపత్, దాసరి వంశీ , గాండ్ల వేణు, అఖిల్ రాజు రాములు తదితరులు పాల్గొన్నారు



## రాహుల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పార్లమెంట్ సాక్షిగా చట్టసభల్లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ హిందువులు ఎవరైతే ఉన్నారో హింస, అసత్యం, ద్వేషం రెచ్చగొడతారని యావత్ హిందువులను అవమానించే విధంగా కించపరుస్తూ మాట్లాడిన మాటలను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తీవ్రంగా ఖండించారు. పదేళ్లు అయితే కానీ ప్రతిపక్ష హోదా రాని కాంగ్రెస్ పార్టీ జరిగిన ఎన్నికల్లో వంద సీట్లు కూడా గెలవని మహ్మద్ రాహుల్ మతిలేని మాటలు మాట్లాడుతున్నాడని, కాంగ్రెస్ అంటేనే హిందువుల వ్యతిరేక పార్టీ అని గత 70 ఏళ్ల నుండి హిందువులను వివక్షకు గురిచేస్తుంది కాంగ్రెసే పార్టీయే అని, హిందువుల ఏళ్లనాటి కల అయోధ్య రామమందిరం పున:ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానిస్తే కూడా కాంగ్రెస్ నాయకులు రాలేదని, అదే ఆఫ్ఘనిస్తాన్ లో ఉన్న బాబా సమాధికి వెళ్ళడానికి మాత్రం సమయం, ప్రేమ ఉన్నాయని తెలంగాణాలో కూడా రేవంత్ సర్కార్ ఓ వర్గంపై తెగప్రేమ ఓలక పోస్తున్నాడని, కేంద్రం ఉగ్రవాద సంస్థగా గుర్తించి నిషేదించిన జామాతే ఇస్లామి సంస్థకు ప్రభుత్వం నుండి 2 కోట్లు విడుదల చేయడం సభకు వికారాబాద్ లో సకల వసతులు కల్పించడం బట్టే తెలుస్తుంది. కాంగ్రెస్ ఈ దేశంలో ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తుందని, ఈ దేశ విచ్చినాన్ని కోరుకుంటుందని, బిజెపి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఉన్నంత వరకు ఈ దేశాన్ని భారత మాతను కాపాడుకుంటామని, హిందువుల వల్లే ఈ దేశం సురక్షితంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ తోక పార్టీ ఎంఐఎం అధినేత జై పాలస్తిన అనడం, రాహుల్ చేసిన వ్యాఖ్యలకు యావత్ హిందూ సమాజం ఖండిస్తుందని, వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని, బిజెపి, హిందువుల గురించి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

### విహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య, జిల్లా అధ్యక్షుడు శ్యాం ప్రసాద్ ముదిరాజ్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని విహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య, జిల్లా అధ్యక్షుడు శ్యాం ప్రసాద్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రములో గల క్లబ్ పంక్షన్ హాల్ లో వి హెచ్ పి ఏస్ జిల్లా అధ్యక్షులు శ్యాం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన పత్రిక విలేకరుల సమావేశానికి ముఖ్య అథితిగా వి హెచ్ పి ఏస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనను చూసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేర్చుకోవాలని గుర్తుచేశారు. మొన్నటికి మొన్న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఎన్నికల హామీలో వికలాంగులకు, వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు ఇచ్చిన హామిని నెరవేర్చారన్నారు. పింఛన్ పెంపుపై మొదటి సంతకంచేసి మొదటి తారీకునే వికలాంగుల ఇంటికి వెళ్ళి పెంచిన పింఛన్ అందజేయడం దేశ చరిత్రలోనే మొదటి స్థానం చంద్రబాబు నాయుడుదని గుర్తు చేశారు. చంద్రబాబుని ఒప్పించి పింఛన్ పెంచి ఇప్పించిన మందక్రిష్ణ మాదిగకే దక్కిందని అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 6వేలు, వృద్దులకు, వింతువులకు, ఒంటరి మహిళలకు 4వేలు ఇస్తామని చెప్పి అధికారం చేపట్టి 7నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎటువంటి ప్రకటన చేయకపోవడం శోచనీయమని అన్నారు. ఆసరా పింఛన్ దారులను చిన్నచూపు చూడడమే సబబుకాదన్నారు. హామి ఇచ్చిన ప్రకారం పింఛన్లు పెంచాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు పులిమర్తి రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య ఉపాధ్యక్షురాలు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు హుస్సేన్ బి రంగారెడ్డి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు చిట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ బోనాల ఉత్సవాలు



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 - సూరారం డివిజన్ నెహ్రు నగర్ లోని జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ దేవాలయ బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జగదాంబ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండి అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేటర్ ఆగం రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, ప్రభుదాస్, ఫెరోజ్, ఆలయ కమిటీ సభ్యులు దశరథ్, జగన్, శంకర్, మంగ్య లాల్, రవి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిఐను సన్మానించిన బిజెపి, బిజెవైఎమ్ నాయకులు



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పులి గిల్లా నవీన్ నియామకం కావడంతో, మంగళవారం భీంగల్ మండల, గ్రామ, బిజెపి నాయకులు, నిజామాబాద్ జిల్లా బిజెపి, బీజేవైఎం అధికార ప్రతినిధి నాగార్జున రెడ్డి, బిజేవైఎం భీంగల్ మండల అధ్యక్షులు కొట్టాల అశోక్ ఆధ్వర్యంలో నూతనంగా భీంగల్ సిఐ గా నియమకమైన పి.నవీన్ ను, వీరితోపాటు బీజేవైఎం భీంగల్ నాయకులు ఏశాల గంగాధర్, బాబనగర్ మాజీ సర్పంచ్ నాగుల భూమన్న, రమేష్, శ్రీనివాస్ గౌడ్, తక్కురి సాయి రెడ్డి, రాజ ముత్యం, నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ ఐటి కన్వీనర్ కట్టే లింగం, జిల్లా కో కన్వీనర్ దినేష్ పురాస్తపు, బిజేవైఎం ప్రధాన కార్యదర్శి నవ తేజ్, బిజేవైఎం భీంగల్ మండల ఉపాధ్యక్షులు నికేష్ పలువురు బిజెపి నాయకులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన భీంగల్ సిఐపి నవీన్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, పూలమాలలు వేసి శాలువాలు కప్పి, నూతన భీంగల్ సీఐ పి.నవీన్ ను భీంగల్ మండల, గ్రామ, బిజెపి నాయకులు, బీజేవైఎం నాయకులు ఘనంగా సన్మానించారు.

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి చెక్కు ను అందజేసిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కందుకూరు మండలం కొత్తగూడ గ్రామమునకు చెందిన జెబా బేగం %ఎ/శీ% జహంగీర్ ,కి అనారోగ్య కారణము వలన ఆర్థిక స్థోమత లేక స్థానిక ప్రజా ప్రతినిధులు ద్వారా మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,కి తెలియపరచడం జరిగినది, వారి అభ్యర్థన కు సబితమ్మ సానుకూలంగా స్పందించి సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి %=ం%. 1,50,000/-అక్షరాల ఒక లక్ష యాభై వేల రూపాయలు చెక్కు ను ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించడం జరిగినది.

ఈరోజు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,మంజూరైన చెక్కును స్థానిక ప్రజాప్రతినిధుల నడుమ వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం పతకం సాధించిన రాజేష్ ను అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : గత నెలలో గోవా లో జరిగిన అంతర్జాతీయ తైక్వాండో పోటీలో నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎం.రాజేష్ పుమ్ సీ, జూనియర్ 13 సంవత్సరాల విభాగములలో వెండి పతకము సాధించారు. క్యూరుగి విభాగములో బంగారు పథకం సాధించిన రాజేష్ ను మాస్టర్ హిరలాల్ ను ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అభినందించడం జరిగింది. జిల్లాలో మట్టిలో మాణిక్యాలు ఎందరో ఉన్నారని ముఖ్యంగా జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన క్రీడాకారులు ఉన్నారని వారందరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో మాస్టర్ బి.హీరాలాల్, ప్రసాద్ పాల్గొన్నారు.

## బెల్లంపల్లి గడ్చి రోలి జాతీయ రహదారి పనులను ప్రారంభించాలి



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
బెల్లంపల్లి గడ్చి రోలి జాతీయ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని కేంద్ర మంత్రిని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కోరారు.మంగళవారం న్యూ డిల్లీలో జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని వారి అధికారిక నివాసంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ కలిసి వినతిపత్రం ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

## నాడు బిఆర్ఎస్, నేడు కాంగ్రెస్ పార్టీలు నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నాయి

### మహేశ్వరం తాసిల్దార్ కి వినతి పత్రం అందించిన రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు



అక్షర విజేత మహేశ్వరం
గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఎలాంటి జాబ్ నోటిఫికేషన్ వెయ్యకుండా అన్యాయం చేసింది.నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేస్తానని జాబ్ క్యాలెండర్ వేస్తామని అధికారంలోకి వచ్చి నేడు నిరుద్యోగుల కలలను కలరాస్తుంది... నామమాత్రపు పోస్టులు వేస్తూ తప్పును కప్పు పుచ్చుకునే ప్రయత్నం చేస్తుంది. వివిధ శాఖల్లో భారీగా ఖాళీలు ఉన్న తక్కువ పోస్టులు వేస్తున్నారు కాబట్టి గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టులను అదనంగా పెంచలి.... అనంతరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చెయ్యాలని భారతీయ జనతా యువమోర్చా డిమాండ్ చేస్తుంది..

## కన్నీరు పెట్టుకున్న పాఠశాల విద్యార్థులు....







అక్షర విజేత/మరికల్/ ధన్వాడబీ
మరికల్:తమకు విద్యా బుద్ధులు నేర్పి, బదిలీపై వెళ్తున్న ధన్వాడ పాఠశాలను విడిచి బదిలీ పై వెళుతున్న మరికల్ ఎంటి శ్రీను సార్ వారి ఉపాధ్యాయ బృందంతో చిన్నారులు.....తమను విడిచి వెళ్లవద్దని రోదిస్తున్న విద్యార్థులు.. గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః.తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయుడు బదిలీ చేయకూడదంటూ పాఠశాల విద్యార్థులు బోధిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు రోదిస్తుండగా ఉపాధ్యాయులు కూడా కన్నీరును కార్చారు.

## రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దళిత విద్యార్థులకు పాఠశాలలో చేరడానికి ఎంట్రెన్స్ టెస్ట్ ల నిర్వహణ

**50 మంది విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వకుండా తిరస్కరించిన ప్రిన్సిపాల్**

**ఎస్ సి విద్యార్థులకు అడ్మిషన్లు నిరాకరిస్తున్న చొప్పదండి ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి**

**ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**





అక్షర విజేత,చొప్పదండి: చొప్పదండి పట్టణంలో ఉన్న సమీకృత షెడ్యూల్డు కులముల సంక్షేమ హాస్టల్ కు చెందిన ఏస్ సి విద్యార్థులకు ప్రవేశాలు నిరాకరిస్తూ బడిలో చేర్చుకొనకుండా ఉన్న చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.జిల్లా విద్యాశాఖాధికారికార్యాలయంలో కొలిమికుంట ఎంపీటీసీ తోట కోటేశ్, అర్నకొండ ఎంపీటీసీ గొల్ల సునంద గట్టయ్య తదితర బీజేపీ నాయకులతో కలసి జిల్లా విద్యాశాఖ కార్యాలయ సూపరిండెంట్ కు వినతిపత్రం ఇచ్చారు అనంతరం విలేఖరులతో మాట్లాడుతూచొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు అడ్మిషన్లు ఎందుకు నిరాకరిస్తున్నారో జిల్లా విద్యాశాఖాధికారి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూపాఠశాల ప్రిన్సిపాల్ నిరుపేద దళిత విద్యార్థులకు ప్రవేశాలు నిరాకరిస్తుంటే జిల్లా అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందని నిప్పులు చెరిగారు.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బడిబాట నిర్వహిస్తూ ప్రైవేటు బడులలో కాదుప్రభుత్వ పాఠశాలల్లో చేరమని ప్రోత్సహిస్తుంటే చొప్పదండి లో మాత్రంఇందుకు విరుద్ధంగా బాలుర ఉన్నత పాఠశాలలో చేరతామని వచ్చిన విద్యార్థులను చేర్చుకోకుండ దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రిన్సిపాల్ వైఖరితో నిరుపేద దళిత విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందని జిల్లా విద్యాశాఖాధికారి తక్షణం స్పందించిసమీకృత సంక్షేమ హాస్టల్ విద్యార్థులకుప్రవేశాలు ఇప్పించాలని, విద్యా హక్కు చట్టం ను ఉల్లంఘిస్తున్నప్రిన్సిపాల్ ను తక్షణం సస్పెండ్ చేయాలని కోరారు.కార్యక్రమంలో బిజెపి యువమోర్చా అధ్యక్షుడు మొగిలి మహేష్ మాజీ మండల శాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి భూమిరెడ్డి, గుండె వెంకటేష్,మ్యకల రాములు, గసికంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## 10 ఎకరాల వరకు ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు అందించాలని తీర్మానం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ మండల కార్యాలయాల ప్రక్కనే గల రైతు వేదిక భవనంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మోర్తాడ్ సొసైటీ పరిధిలోని రైతుబంధు పథకంపై రైతుల సలహాల సూచనలపై మోర్తాడ్ సొసైటీ అధ్యక్షులు బద్దం అశోక్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక మహాజనసభ మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మోర్తాడ్ సొసైటీ పరిధిలోని గాండ్ల పెట్, వడ్డాట్, ధోన్ పాల్, పాలెం, తిమ్మాపూర్, మోర్తాడ్ గ్రామాల పరిధిలోని రైతులు ప్రత్యేక మహాజన జన సమావేశానికి ఆయా గ్రామాల రైతులు విచ్చేసి 10 ఎకరాల లోపు వ్యవసాయం చేసే రైతులకు, సన్న కారు, చిన్న కారు రైతులు సాగు చేయని, రైతులకు సైతం రైతుబంధు, రైతు రుణమాఫీ అందించాలని ఆయా గ్రామాల రైతులు తమ అభిప్రాయాలను రైతుల కోరిక మేరకు 10 ఎకరాలలోపు ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు, రైతు రుణమాఫీ అందించాలని మహాజన ప్రత్యేక సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సహకార ఆడిట్ అధికారి పాపయ్య, ఎన్.డి.సి.సి.బి డైరెక్టర్ మోత్కు భూమన్న, మోర్తాడ్ సొసైటీ వైస్ చైర్మన్, మాజీ మోర్తాడ్ సర్పంచ్ దడివే నవీన్, సంఘం ఆడిట్ అధికారిని మంజుల దేవి, మోర్తాడ్ మండల వ్యవసాయ అధికారి ఏఓ లావణ్య, సొసైటీ డైరెక్టర్లు, కిసాన్ ఖేత్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బూత్ పురం మహిపాల్, సొసైటీ డైరెక్టర్లు బైత బాల మల్లేష్, ముత్యాల లక్ష్మణ్, గొర్రె సత్తమ్మ, శంకూరి భూమేశ్వర్, కుంట అశోక్ రెడ్డి, మోర్తాడ్ మాజీ ఉపసర్పంచ్, సొసైటీ డైరెక్టర్ ఎలాల భూమారెడ్డి, న్యాయకపు సాయన్న, గుర్రం గంగ 10 ఎకరాలలోపు ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు, రైతు రుణమాఫీ అందించాలని మహాజన ప్రత్యేక సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సహకార ఆడిట్ అధికారి పాపయ్య, ఎన్.డి.సి.సి.బి డైరెక్టర్ మోత్కు భూమన్న, మోర్తాడ్ సొసైటీ వైస్ చైర్మన్, మాజీ మోర్తాడ్ సర్పంచ్ దడివే నవీన్, సంఘం ఆడిట్ అధికారిని మంజుల దేవి, మోర్తాడ్ మండల వ్యవసాయ అధికారి ఏఓ లావణ్య, సొసైటీ డైరెక్టర్లు, కిసాన్ ఖేత్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బూత్ పురం మహిపాల్, సొసైటీ డైరెక్టర్లు బైత బాల మల్లేష్, ముత్యాల లక్ష్మణ్, గొర్రె సత్తమ్మ, శంకూరి భూమేశ్వర్, కుంట అశోక్ రెడ్డి, మోర్తాడ్ మాజీ ఉపసర్పంచ్, సొసైటీ డైరెక్టర్ ఎలాల భూమారెడ్డి, న్యాయకపు సాయన్న, గుర్రం గంగ సాయమ్మ, మండల ఏఈఓ లు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత, మోహన్, రంజిత్, మహేష్, మోర్తాడ్ సొసైటీ కార్యదర్శి కాశిరాం, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి.

గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి.25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి.ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్ పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలి.
అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థుల కి 33% రిజర్వేషన్ ను కేటాయించాలి
.జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి.
పైనా తెలిపిన డిమాండ్లను నెరవేర్చకుంటే రాష్ట్రంలో నిరసనలు ఇంకా ముమ్మరమవుతాయని భారతీయ జనత యువ మోర్చా డిమాండ్ చేస్తుంది
ఈ కార్యక్రమంలోబీజేవైఎం రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్
యాదీష్,బీజేవైఎం మండల ప్రెసిడెంట్ శ్రావణ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు బసవ రఘు గౌడ్, మహేష్ సుదర్శన్, దేవేందర్, బుర్ర సాయిల్,శివ ప్రకాష్,ప్రకాష్,విధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టి స్పెషలిటీ ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకట లక్ష్మీ - చంద్రయ్య మెమోరియల్ సర్విస్ సొసైటీ వ్యవస్థాపకులు, డా.కొత్తపల్లి శ్రీనివాస్ డా. కొత్తపల్లి అనితల ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 36 మంది హాజరు కాగా వారిలో 18 మందికి శాస్త్ర చికిత్స అవసరమని, వారికి ఉచితంగా ఆపరేషన్లు చేపిస్థామని డా. అనిత తెలిపారు. ఆప్థమలజిస్ట్ వసి, గోపి పాల్గొన్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టు కు సింగూరు జలాలు వెంటనే విడుదల చేయాలి

### నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా పండరి



అక్షర విజేత నిజాంసాగర్
నిజాంసాగర్ ప్రాజెక్టుకు సింగూరు జలాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాపండరి విజ్ఞప్తి చేశారు.%ఝ% ఆయన నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద పత్రిక సమావేశంలో మాట్లాడుతూ నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం మూడు టీఎంసీలు మాత్రమే నిల్వ ఉందని ఆయన తెలిపారు. గత 23వ తేదీన నిజాంసాగర్ ఆయకట్టు రైతుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వము నీటిపారుదల శాఖ మాత్యులు మరియు అధికారులు నిజాంసాగర్ నీటిని ప్రధాన కాలువ ద్వారా విడుదల చేశారు. దీనితో నిజాంసాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులకు ఇప్పటివరకు ఒక్క టీఎంసీ వదిలారు దీనితో కేవలం 30 శాతం వరి నాట్లు మాత్రమే వేసినట్టు నిజాంసాగర్ మొత్తం ఆయకట్టు లక్ష పదివేల ఎకరాలు ఉన్నదని ఆయన తెలిపారు . ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులో కేవలం మూడు టీఎంసీల నిల్వ మాత్రమే ఉంది మరికొద్ది రోజుల వరకు ఒక టీఎంసీ నీటిని వదిలితే దాదాపు 50 శాతం మాత్రమే పంటలు వేయడం జరుగుతుంది. దీనితో నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం డెడ్ స్టోరేజ్ కి చేరుకుంటుంది నీటిని వదిలే పరిస్థితి ఉండదు కాబట్టి నిజాంసాగర్ ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనితో నిజాంసాగర్ ప్రాజెక్టుకు సింగూర్ జలాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగూర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అప్పటి ప్రభుత్వ జీవో ప్రకారం నిజాంసాగర్ ఆయకట్టు కు ప్రతి ఏటా 8.5 టిఎంసిల నీటిని విడుదల చేయాలని జీవోలో ఉన్నదని పేర్కొన్నారు. కానీ ప్రభుత్వాలు గానీ పాలకులు గానీ అధికారులు గానీ ఆ ఒప్పందాన్ని విస్మరిస్తున్నారని గుర్తు చేశారు. నిజాంసాగర్ కు కొండపోచమ్మ ద్వారా హల్దీ వాగు ద్వారా నిజాంసాగర్ కు నీటిని

విజేత
బుధవారం, జూలై 3,2024
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION


## చొప్పదండి ఏబీవీపీ నూతన కార్యవర్గంఎన్నిక నూతన నగర కార్యదర్శిగా భీమనాతిని వరుణ్





**అక్షర విజేత,చొప్పదండి:**
చొప్పదండి ఏబీవీపీ నగర కార్యవర్గంను బుధవారం రోజున ఎన్నుకున్నారు నూతన నగర కార్యదర్శిగా భీమనాథిని వరుణ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విభాగ కన్వీనర్ అజయ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన తరువాత మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞానశీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం అని చెప్పారు. విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించింది. నేటికీ 76 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించింది. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని అన్నారు. అనంతరం విభాగ్ కన్వీనర్ అజయ్ చొప్పదండి నూతన నగర కార్యవర్గాన్ని ప్రకటించారు. చొప్పదండి నూతన నగర కార్యదర్శిగా భీమనాథిని వరుణ్ ని నియమించారు ఉపాధ్యక్షులుగా బినవేని అజయ్, సాయి కిరణ్, సిద్ధార్థ, మల్లికార్జున్, పిట్టల శ్రీనివాస్, ఖైఫ్ సంయుక్త కార్యదర్శిగా పిట్టల ఆదర్శ్, బండారి సాయిరాం, ప్రభాకర్, విష్ణు, హైట్ల రాహుల్, జప్పు కుమార్ హాస్టల్స్ ఇన్చార్జిగా అభినయ్, సాయి సోషల్ మీడియా ఇంచార్జ్ గా శ్రీహరి, మహేష్ కార్యవర్గ సభ్యులు గా సంజయ్, అభినయ్, శ్రీశాంత్, శ్రవణ్, రాహుల్, లక్ష్మీ ప్రసాద్, నవదీప్, క్రిష్, రాకేష్, బిరేందర్ లను నియమించారు అనంతరం నగర కార్యదర్శి బీమానతి వరుణ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ముందుండి జాతీయ భావాలలో పెంపొందించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు. నగర కార్యదర్శి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పూసల విష్ణుజిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## భిక్షాటన చేస్తున్న సఫాయి కార్మికులు



**అక్షర విజేత గజ్వేల్ :**
జగదేవ పూర్ : ఏడు నెలల నుంచి వేతనాలు లేక పూట గడపడానికి కూడా డబ్బులు లేక ఇంట్లో ఇబ్బంది తట్టుకోలేక కష్టమవుతుందని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తెలిపారు. మంగళవారం జగదేవపూర్ మండల పరిధిలోని పలుగు గడ్డ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ సఫాయి కార్మికులు భిక్షాటన చేపట్టారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు నెలల నుంచి వేతనాలు లేక ఇంట్లో పుట గడిచే పరిస్థితి వేతనాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో పూత గడిచే పరిస్థితి లేదని పిల్లల చదువులు కుటుంబ పోషణకు అప్పులు చేయవలసిన అవసరం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.
ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయి వేతనాలు విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# మాకు న్యాయం చేయండి

## సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేత.



**అక్షర విజేత:మరికల్బీ ధన్వాడ:**
మరికల్: గత కొన్ని సంవత్సరాల నుండి ప్రజలకు ఎన్నో సేవలను అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఉంటూ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో నాటినుండి నేటి వరకు సేవ చేస్తున్న మీసేవ నిర్వాహకులకు న్యాయం చేయాలని మంగళవారం నారాయణపేట జిల్లా మీసేవ జేఏసీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు మహిమూద్ అన్సారి, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, యం శంకర్,లీగల్ అడ్వైసర్ భీమ్ రాజు,ట్రెజరర్ కమ్రొద్దీన్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో మాట్లాడుతూ పల్లె సమగ్ర సేవా కేంద్రాలు (వన్ స్టాప్ షాప్స్) పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు మీసేవ మరియు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయుట కోసమని మంత్రి సీతక్క ప్రకటన చేయడం జరిగింది. ఇంతకుముందు మీ సేవలు కొనసాగుతున్న ప్రదేశాల్లో కాకుండా ఇతర గ్రామాలలో మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వము చొరవ తీసుకోవాలని కోరారు. ఇంతవరకు ఉన్న మీసేవ కేంద్రాలే సర్వీసులు లేక జీవనోపాధి బారము అవుతున్నది. మీసేవా లావాదేవీలు,కమీషన్ నివేదికల నుండి 80% మంది మీసేవా ఫ్రాంఛైజీలు నెలకు రూ 6 వేల కంటే తక్కువ కమీషన్ లను పొందుతున్నారు. అటువంటి వారిని గురించి కూడా గుర్తించి వాటిని కూడా అధికారుల దృష్టికి సంపాదిస్తున్నారని చాలా వంటి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రతి లావాదేవీ కమీషన్ తక్కువ,జనాభా ప్రమాణాల ఆధారంగా ఇప్పటికే ఉన్న కేంద్రాల దగ్గర కొత్త మీసేవా కేంద్రాల కేటాయింపు,ప్రస్తుత మరియు కొత్త కేంద్రాల సాధ్యతను పరిగణనలోకి తీసుకోకుండా,మీసేవా సిటిజన్ లాగిన్,టి యాప్ ఫోలియో వంటి వివిధ ఆన్లైన్ లేదా మొబైల్ ప్లాట్ఫారమ్ల ద్వారా మీసేవా సేవల లభ్యత,అనేక అధిక తొలగింపులు ఓటర్ ఐడి కార్డు ప్రింట్ సర్వీస్,ఓల్డ్ పహాని కాపీలు,ఆర్ ఓ ఆర్ సేవలు మొదలైన వాటిని మీసేవా నుండి తొలగించడం తో అనేక మంది మీ సేవ నిర్వాహకులు లావాదేవీలు జరుగక రోడ్డున పడ్డారు. ఈ సమయం లో మళ్ళీ ప్రభుత్వం రాష్ట్రం లో ప్రభుత్వం ప్రతి గ్రామంలో మీసేవ కేంద్రాల ఏర్పాటు లో భాగంగా పల్లె సమగ్ర సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం రుణాలు మంజూరు చేయడం జరుగుతున్నదని అధికారులు ఇప్పటికే ప్రకటించారు. మహిళా స్వయం సహాయక సంఘాల కోసం ప్రతిపాదిత కొత్త మీసేవ కేంద్రాలకు మేము వ్యతిరేకం కాదు,అయితే ఇది మా జీవనోపాధి పై తీవ్ర ప్రభావం చూపుతున్నందున మీసేవ కేంద్రాలు లేని గ్రామ పంచాయతీలలో కొత్త మీసేవ కేంద్రాలను కేటాయించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామానికి ఒక మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వము తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇంతవరకు మీసేవ కేంద్రాలను నిర్వహిస్తున్న దగ్గర కాకుండా ఇతర ప్రదేశాన్ని గుర్తించి అక్కడ మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు,డిఆర్డిఏ అధికారులకు సంఘం తరఫున వినతి పత్రాన్ని దందజేయడం జరిగిందన్నారు. వినతి పత్రం అందించిన వారి లో ఆయా మండలాల మీ సేవ నివాహకులు వెంకట్ రాం రెడ్డి,నాయుడు,ప్రకాశ్, శేఖర్ ,శ్రీనివాసులు,రాయుడు,మురళి,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

### తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
ఆసిఫాబాద్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం తమ వంతు పూర్తి కృషి చేస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అన్నారు మంగళవారం హైదరాబాదులోని టియూడబ్ల్యూజే కార్యాలయంలో టియూడబ్ల్యూజే ఐజేయు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ వీరిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చారు జిల్లాలోని గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు వృత్తిలో నైపుణ్యం పెంపొందేందుకు మీడియా అకాడమీ ద్వారా ప్రత్యేక శిక్షణ శిబిరం ఏర్పాటు చేయాలని కోరగా అతి త్వరలో కొమురం భీం జిల్లాలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు ఇటీవల టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన విరహత్ అలీ టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలిపారు ఆయన వెంట ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండీ అహ్మద్, ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ ప్రతినిధులు ఖాజా మొయినుద్దీన్ , సయ్యద్ అర్ఫాజ్ అలీ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయం పండుగలా మారాలంటే అన్నదాతను ప్రోత్సహించాలి




**అక్షరవిజేత, మధిర**
తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా మండల పరిధిలోని ఖమ్మంపాడు రైతు వేదిక నందు చర్చావేదిక నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మాట్లాడుతూ సాగులో ఉన్న భూములకు మాత్రమే భరోసాని వర్తింపచేయాలని, మునుముందు రోజుల్లో వ్యవసాయంపై అన్నదాతల ఆశలు సన్నగిల్లకుండా ఉండాలి అంటే వ్యవసాయం చేసే రైతులకు తగిన ప్రోత్సాహకాలను అందిస్తూ, వారు పండించిన పంటల పైన బోనస్ కూడా అందిస్తే మరింతమంది రైతులు ముందుకు వచ్చి వ్యవసాయాన్ని పూర్తిగా మార్చుకునే అవకాశం ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ సామినేని సురేష్, మాజీ సర్పంచ్ మువ్వ వెంకయ్య బాబు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి వ్యాప్తంగా జిఎం ఆఫీసుల ఎదుట నిరాహార దీక్ష విజయవంతం చేయాలి.



**అక్షర విజేత రామకృష్ణాపూర్**
రామకృష్ణాపూర్ సి హెచ్ పి లోని పిట్ కార్యదర్శి హరిరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏఐటియుసి సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ ఆలీ, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయాల లింగయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా అక్బర్ ఆలీ మాట్లాడుతూ 5 తారీఖున జరగబోయే కలెక్టర్ ఆఫీసుల ముట్టడి కార్యక్రమాన్ని సింగరేణి కార్మికులందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు అలాగే దశలవారీగా నిర్వహించే కార్యక్రమాలలో అన్నింట్లో కూడా కార్మికులు అందరు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి వ్యాప్తంగా జిఎం ఆఫీసుల ముందు నిర్వహించబోయే నిరాహార దీక్ష కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు అలాగే తెలంగాణ బిడ్డ అయినా కేంద్రమంత్రి శ్రీ కిషన్ రెడ్డి సింగరేణి గనులను వేలంలో పెట్టడం దురదృష్టకరమని సింగరేణికి నామినల్ గా గనులు కేటాయించాలని అలాగే కోయగూడెం లో ఉన్న గనీ అరబిందో కంపెనీకి కేటాయించడం బాధాకరమని ఆ కంపెనీకి సంబంధించిన యజమానులు లిక్కర్ కేసులో అరెస్టు అయి జైలు పాలు అయినారని అలాగే సత్తుపల్లి నంబర్ త్రీ గనీ ప్రతిమ హాస్పిటల్ యజమాని శ్రీనివాస రావు కి కేటాయించారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం గుజరాత్ లో అక్కడ కంపెనీలకు ఇచ్చిన విధంగా తెలంగాణలో కూడా సింగరేణి కంపెనీకి బొగ్గు గనులు కేటాయించాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో ఆర్కేపీ సిహెచ్ పి ఏఐటియుసి కమిటీ మెంబర్స్ శ్రీధర్ రావు, కృష్ణస్వామి, ప్రజ్యోత్, దూట భాస్కర్ ,కిషోర్ కుమార్, రాజేంద్రప్రసాద్, తిరుపతి మల్లమ్మ ,రజిత,బొంద్యలు, రామకృష్ణ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ దామెర ప్రవీణ్ కుమార్, ఎస్టి అసోసియేషన్ ఏరియా సెక్రెటరీ అంగోత్ రవికుమార్, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం, జూలై 3,2024
హైదరాబాద్

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాందాస్ గౌడ్



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన పాలే యాదమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం మరణించింది.విషయం తెలుసుకున్న వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్ సోమవారం రోజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం బాధిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం కీర్తి కనకయ్య గత సంవత్సరం ఒక ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తూ ఉండగా కంపెనీలో గొడవ జరుగుతుండగా ఆపడానికి వెళ్లిన తనకు తలపై ఇనుప రాడ్డు తలగగా సంవత్సరం నుండి కోమాలోకి వెళ్లాడు.గాయపడ్డ కీర్తి కనకయ్యను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు స్థానిక మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,గ్రామ రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు జాలని బాల్ నర్సయ్య, మాజీ వార్డు సభ్యులు కొండ గాలేష్,నాయకులు యాదగిరి,కొండ యాదగిరి,పాలే నాగరాజు,ద్యాకం బాల్ నర్సయ్య, ఎలిమల రాజు,యువకులు మల్లేష్,కృష్ణ తదితరులు ఉన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం...
## - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని లిభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయ శంకర్ భూపాలపల్లి యోజకవర్గం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి సర్సింగారావు అధ్యక్షతన నిర్వహించిన రైతుల మహాజన సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా, రుణమాఫీ అమలు జరుగుతుందని తెలిపారు. ఆగష్టు 15 లోపు ఏకకాలంలో రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తుండటమే రైతు ప్రభుత్వానికి గొప్ప నిదర్శనమని అన్నారు. ఈ సమావేశాలల్లో పాల్గొన్న పలువురు పలు గ్రామాల రైతులు మాట్లాడుతూ.. ఐదెకరాల నుండి పదెకరాల లోపు భూమి కలిగి ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుండి రైతు భరోసా పథకం అందేలా చూడాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా, మరికొందరు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందేలా చూడాలని కోరారు. వాస్తవంగా సాగు చేసుకునే రైతులతో పాటు కౌలు రైతులకు సహాయం చేసి, రైతు భీమాను కొనసాగించేలా చూడాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ తమ సూచనలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి మండల కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు



# మిల్లెట్ యూనిట్ల ద్వారా పోషకాలు కలిగిన ఆరోగ్య ఉత్పత్తులు...

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:
చిరుధాన్యాల (మిల్లెట్) యూనిట్ల ద్వారా అత్యధిక పోషక విలువలు కలిగిన ఆరోగ్యానికి దోహదపడే ఉత్పత్తుల ఉత్పాదకత జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని రెబ్బెన మండలం దేవులవాడ గ్రామంలో సెర్ప్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మామ్స్ మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి సందర్శించి యూనిట్ లో తయారు చేస్తున్న చిరుధాన్యాల బిస్కెట్లు, స్నాక్స్, కేకులను పరిశీలించి యూనిట్ నిర్వహణపై నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మామ్స్ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా ఆరోగ్యకరమైన చిరుధాన్యాల ఉత్పత్తులను అందించడం సంతోషంగా ఉందని అన్నారు. 63 లక్షల 25 వేల రూపాయలు వ్యయంతో యూనిట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ యూనిట్ ద్వారా చిరుధాన్యాల ఉత్పత్తుల మార్కెట్ ను మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు. నిషేధిత ప్లాస్టిక్ ను వినియోగించకుండా నానో సంచులను ఉపయోగించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాల నడుమ విద్యార్థులకు విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుదీకరణ, ఫ్యాన్లు, మూత్రశాలలు, అదనపు తరగతి గదులు ఇతర అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, బడిబాట కార్యక్రమం ద్వారా బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, పంచాయతీరాజ్ ఈ ఈ, తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, యూనిట్ నిర్వాహకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఆపి, సింగరేణికే కేటాయించాలి.

### -ఈ నెల 5వ తేదీ ధర్నా విజయవంతం చేద్దాం.

### -వామపక్షాల డిమాండ్.




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఆపి, సింగరేణికి అప్పగించాలని సిపిఐ, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ వేలంకు నిరసనగా వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఈనెల 5వ తేదీన వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో ఐదవ తేదీన జరిగే ధర్నా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందన్నారు. రక్షించుకోవలసిన అవసరం ప్రజలపై ఉందన్నారు. దేశంలో రాష్ట్రంలో బొగ్గు గనుల వేలానికి కేంద్రం తెర తీసిందన్నారు. రాష్ట్రంలోని సింగరేణి దేశానికే తలమానికమన్నారు. వాటిని వేలం వేసి ప్రైవేట్ సంస్థలకు అప్పగించి కార్మికుల కడుపు కొట్టే కుట్ర చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే కార్మికులకు సంక్షేమం, న్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర విధానాలకు నిరసనగా వాపక్ష పార్టీలు అన్ని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు పిలుపునిచ్చాయన్నారు. సిపిఐ, సిపిఎం, సిపిఎంఎల్ మాస్ లైన్ తదితర పార్టీల నాయకులు కార్యకర్తలు కార్మికులు బుద్ధి జీవులు పెద్ద ఎత్తున పాల్గొని ఐదవ తేదీ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోష, రమేష్, గోపాలకృష్ణ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముండ్ల రాజు, ఆర్. ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర విధానాలకు నిరసనగా వాపక్ష పార్టీలు అన్ని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు పిలుపునిచ్చాయన్నారు. సిపిఐ, సిపిఎం, సిపిఎంఎల్ మాస్ లైన్ తదితర పార్టీల నాయకులు కార్యకర్తలు కార్మికులు బుద్ధి జీవులు పెద్ద ఎత్తున పాల్గొని ఐదవ తేదీ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోష, రమేష్, గోపాలకృష్ణ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముండ్ల రాజు, ఆర్. ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సకాలంలో పెన్షన్లు అందించాలి

### ఎమ్మెస్ ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జాలని బలరాం మాదిగ



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా సేవకుడిగా ఇంటింటికి పెన్షన్ లో భాగంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వ%శీ% వల్ల రాష్ట్రనికి ఆర్థిక భారం ఉన్నప్పటికిని మంద కృష్ణ మాదిగ డిమాండ్ మేరకు వృద్ధులు,వితంతువులు, వికలాంగుల ప్రక్షాళ దిన జనాభాంధవుడుగా ప్రస్తుత పరిస్థితుల్లో ఆదుకోవడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెస్ ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జాలని బలరాం మాదిగ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం మాత్రం గత ఏడు నెలలుగా లబ్ధిదారులకు సకాలంలో పెన్షన్ ఇవ్వకపోవడం చాలా దారుణమని,ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి,సకాలంలో పెన్షన్స్ అందించాలని,తన ఎన్నికల ముందు చేసిన వాగ్దానం ప్రకారం అన్ని రకాల పెన్షన్స్ పెంచాలని విజ్ఞప్తి చేస్తూ, డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## జడ్పీ చివరి సర్వసభ్య సమావేశంలో పబ్బ మహేష్ గుప్తను ఘనంగా సన్మానించిన జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు!!



అక్షర విజేత, శివంపేట.
జిల్లా పరిషత్ చివరి సర్వసభ్య సమావేశంలో శివంపేట మండల జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా జడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, సుభాష్ రెడ్డిలు, స్థానిక నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శివంపేట మండల జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో జిల్లాలోనే అత్యధిక మెజార్టీ వచ్చిన వ్యక్తి జడ్పిటిసి పబ్బమహేష్ గుప్త అని గుర్తు చేశారు. శివంపేట మండలంలో ఏ గ్రామంలో చూసిన అతను చేసిన పనులే కనిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మరికల్ మండల సర్వేసభ సమావేశం...

### -ఆయా శాఖల అధికారులు విధిగా హాజరు కావాలి....



అక్షర విజేత, మరికల్/ ధన్వాడ:
పేట జిల్లా,మరికల్ పట్టణంలో నేడు బుధవారము మండల సర్వ సభ్య సమావేశం రైతు వేదిక, ఆవరణ యందు ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని,ఎంపీడీవో పావని, సూపర్డెంట్ సోమయ్య, విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులు, పత్రిక మిత్రులు, విధిగా హాజరు కావలసిందిగా కోరారు .







## మల్లికార్జున స్వామి దేవాలయానికి భూమి పూజ నిర్వహించిన యాదవ సంఘం పెద్దలు



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో యాదవులు కులదైవంగా భావించే శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి యాదవుల సంఘం  పెద్దలు, గ్రామ పెద్దల మరియు వేద పండితుల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన భూమి పూజ చేశారు. అనంతరం యాదవ సంఘం కుల పెద్దలు మాట్లాడుతూ దాదాపు 20 లక్షల రూపాయలతో గుడిని నిర్మించబోతున్నామని తెలిపారు. శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు మరియు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మల్లన్న స్వామిని కోరుకున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ యాదవుల కుల దైవంగా భావించే మల్లికార్జున స్వామి ఆలయం గ్రామంలో నిర్మించుకోవడం శుభసూచికమని అన్నారు. మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేషయ్య, ఇస్తారి, ముత్యాలు, విట్టల్, ఎంపీటీసీ తుమ్మల లక్ష్మి నర్సమ్మ  బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోగు పెంటయ్య, మల్లేశం,నర్సింలు,మల్లేశం,స్వామి, ఎర్రయ్య, కిషన్,పుట్ట కిష్టయ్య,శేర్ పోచయ్య,ప్రసాద్, దయానంద్,ప్రవీణ్, అశోక్ తదితర గ్రామస్తులు కుల పెద్దలు పాల్గొన్నారు.

## మద్యంకు బానిసై దాడికి పాల్పడ్డ కొమురవెల్లి యువకులు అరెస్ట్ రిమాండ్ కు తరలించిన పోలీసులు




అక్షర విజేత, కొమురవెల్లి: శనివారం రాత్రి మద్యం సేవించిన మత్తులో భక్తులపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన  కొమురవెల్లి పోలీసులు. మంగళవారం ఎస్సై రాజుగౌడ్ తో కలిసి కొమురవెల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన  విలేకరుల సమావేశంలో చేర్యాల సిఐ శీను మాట్లాడుతూ కొమురవెల్లి గ్రామానికి చెందిన ఏడుగురు యువకులు దేశెట్టి వినయ్, సార్ల నవీన్, పేర్ని శివమణి, పండుగ పవన్, రంగు రాజు, చిర్ల శ్రీకాంత్, దేశెట్టి నవీన్, లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు. వీరితోపాటు వీళ్ళు ఉపయోగించిన టాటా ఏసీ వాహనం, ఐరన్ రాడ్, కర్రలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వీరుపై గతంలో రాష్ డ్రైవింగ్, అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తించినట్టు ఫిర్యాదులు ఉన్నాయని,వీరి పైన రౌడీషీట్ ఓపెన్ చేస్తున్నామని సీఐశ్రీను తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని, మైనర్లకు ఎలాంటి వాహనాలు కూడా ఇవ్వకూడదని పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు కూడా జాగ్రత్త వహించాలని కోరారు. మల్లన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పోలీసులు భద్రత ఏర్పాట్లు చేస్తారని భక్తులు ఎవరు కూడా భయపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ రామ్మూర్తి, హెడ్ కానిస్టేబుల్ బాబుగౌడ్, కానిస్టేబుల్ తిరుపతి, లడ్డు బాబు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అనుచిత వ్యాఖ్యలకు కోవలక్ష్మి దిష్టిబొమ్మ దగ్ధం



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:– కొమరం భీం ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు పై ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే కోవలక్ష్మి దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే విరమించుకుని క్షమాపణలు చెప్పాలని లేదంటే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు

# ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేసిన నిందితుడు అరెస్ట్



అక్షర విజేత సిద్దిపేట
అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి కేసు వివరాలు తెలియపరు స్తూ.నింది తుని వివరాలు.జోర వంతల సత్యనారాయణ తండ్రి అంజయ్య, వయస్సు 50 సంవత్స రాలు, నివాసం తిమ్మాపూర్,మండలం దుబ్బాక, ప్రస్తుత నివాసం పాత అల్వాల్ హైదరాబాద్.ఫిర్యాది అయిత వరప్రసాద్ తండ్రి భూమలింగం, వయస్సు 40 సంవత్సరములు, శంకర్ నగర్  సిద్దిపేట పట్టణం. తన స్నేహితుడు బక్కోళ్ల అశోక్ తండ్రి మల్లయ్య, వయసు 42 సంవత్సరములు, గాంధీనగర్ సిద్దిపేట పట్టణం. పై నిందితుడు అశోకు వరుసకు బావ అయినందున నమ్మి పై నిందితుడు యాంటీ కరప్షన్ ఇంటలిజెన్స్ కమిటీ జనరల్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్రం,సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా పనిచేసిననని తెలిపినాడు. ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు కావాలంటే  ఇప్పిస్తానని సిద్దిపేట పట్టణం సీతారాం నగర్ లక్ష్మణ్ టీచర్ ఇంట్లో ఆఫీస్ ఓపెన్ చేసినాడు. ఫిర్యాది తన స్నేహితుడు బక్కోళ్ల అశోక్ పై నిందితుని ఆఫీసుకు వెళ్లి కలవగా నిందితుడు సెంట్రల్ గవర్నమెంట్ మరియు స్టేట్ గవర్నమెంట్ లో పరపతి కలదని నమ్మించి ఐడెంటిల్ కార్డ్స్ చూపించి తెలంగాణ రాష్ట్రం ఆఫీసులో సబ్ ఆర్డినేటర్ ఉద్యోగం రెండు నెలల వ్యవధిలో ఇప్పిస్తానని చెప్పి మొత్తం ఖర్చు 6 లక్షల అవుతుందని తెలిపినాడు. నిందితుని మాయ మాటలు నమ్మి మూడు విడతలుగా  ఫిర్యాది  అయిత వరప్రసాద్ 4,15,000/- లక్షల రూపాయలు ఇచ్చినాడు. బక్కోళ్ల అశోక్ 1,50,000/- ఇచ్చినాడు. పై నిందితుడు ఆఫీసును ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎదురుగా దరిపల్లి చంద్రం ఇంట్లోకి మార్చుకున్నాడు ఆఫీస్ ఖర్చులకు డబ్బులు కావాలని రెంట్ అడ్వాన్స్ ఇవ్వాలని చెప్పి  మరో 15 వేల రూపాయలు తీసుకున్నాడు. రెండు నెలల తర్వాత వెళ్లి అడగగా గవర్నమెంట్ మారింది ఎలక్షన్లు జరుగుతున్నాయి తర్వాత జాబు ఇప్పిస్తానని మాయ మాటలు చెబుతూ కాలయాపన చేసినాడు. ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని డబ్బులు అడిగితే చంపేస్తానని బెదిరించినాడని  ఫిర్యాది పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది. బక్కోళ్ల అశోక్ ఇచ్చిన దరఖాస్తు పై కూడా కేసు నమోదు చేయడం జరిగింది.వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, ఎస్ఐ నర్సింహారావు సిబ్బందితో కలిసి  కేసు పరిశోధనలో భాగంగా పై నిందితున్ని చాకచక్యంగా పట్టుకొని విచారించగా గతంలో టీవీ5 రిపోర్టర్ గా పని చేసినాను,  తదుపరి అందులో నుండి బయటకు వచ్చి  ఆన్లైన్లో యాంటీ కరప్షన్ ఇంటెలిజెన్స్ కమిటీ మెంబర్ గా పని చేసినాడు, సెంట్రల్ విజిలెన్స్ కమిటీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా  ఐడి నెంబర్  4718  తెలంగాణ రాష్ట్రం  పేరుపైన ఐడి కార్డు తీసుకుని, ఎక్స్పైర్ అయిన ఐడి కార్డ్ చూపిస్తూ ఉద్యోగాల పేరుతో నమ్మించి మోసం చేయాలని ఉద్దేశంతో సిద్దిపేటలో ఒక ఆఫీస్ ఓపెన్ చేసుకొని గతంలో పరిచయం ఉన్న వ్యక్తులతో కలసి ఫిర్యాది అతని స్నేహితుని నమ్మించి ఉద్యోగాలు ఇప్పిస్తానని 4,15 000/- లక్షల రూపాయలు, బక్కోళ్ల అశోక్ 1,50,000/- వద్ద నుండి డబ్బులు తీసుకుని మోసం చేసినాడు. మోసం గుర్తించిన ఫిర్యాది డబ్బులు కచ్చితంగా ఇవ్వాలని అడగగా సౌత్ ఇండియన్ బ్యాంక్ చెక్కు ఒకటి బక్కోళ్ల అశోక్ ఇచ్చినాడు. ఆ చెక్కును తీసుకొని వెళ్లి బ్యాంకులో వేయగా ఇందులో బ్యాలెన్స్ లేవని బ్యాంకు వారు చెప్పినారు.  డబ్బులు కచ్చితంగా ఇవ్వాలని అడగగా చంపుతానని బెదిరింపులకు గురి చేసినాడు. పై నిందితుని వద్ద ఉన్న యాంటీ కరప్షన్ ఇంటిలిజెన్స్ కమిటీ ఐడి నెంబర్ 4718, గడువు ముగిసిన కార్డును, మరియు ప్రెస్ టీవీ5 ఐడి కార్డ్ స్వాధీనం చేసుకుని వన్ టౌన్ ఎస్ఐ నరసింహారావు  పై నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ  పై నిందితునికి ఎవరైనా డబ్బులు ఇచ్చి మోసపోయిన వారు ఉంటే  సిద్దిపేట వన్ టౌన్ పోలీసులను సంప్రదించగలరు పూర్తిస్థాయిలో విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వ్యక్తుల మాటలు నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని సూచించారు.మీడియా సమావేశంలో  సిద్దిపేట ఏసీపీ మధు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, ఎస్సై నర్సింహారావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ బాధ్యతల నుండి విశ్రమించిన కృష్ణాజిల్లా అర్థగణాంకాధికారి స్వామి దేవానంద్.



అక్షర విజేత: చింతలపూడి.
కృష్ణాజిల్లా (మచిలీపట్నం) జిల్లా అర్థ గణాంక అధికారిగా గత నెల 30వ తేదీన ఉద్యోగ బాధ్యతలు నుండి విశ్రమించిన నాగదాసి. స్వామి దేవానంద్ స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ధర్మాజీ గూడెం. చింతలపూడి, జంగారెడ్డిగూడెం, టీ. నర్సాపురం రెవెన్యూ పరిధిలో దేవానంద్ పేరు తలవని వారు, తెలియని వారు ఉండరు. నిరాడంబర జీవి, ఉద్యోగం పట్ల నిబద్ధత, స్నేహశీలి, ఉపకార సహృదయం ఉన్న దేవానంద్ ఎంతోమంది పేద, బడుగు, బలహీన వర్గాల వారి హృదయాలలో చెరగని ముద్ర. దేవానంద్ అంటే కష్టంలో ఉన్నవారికి నేనున్నానన్న భరోసా! పేద విద్యార్థులకు సహాయకుడిగా చెరగని ముద్ర. ఉద్యోగం చేసిన ప్రతిచోట స్నేహితులు ఉన్నారంటే అతని హృదయంలో స్నేహానికి ఎంత ప్రాధాన్యత ఉంటుందో చెప్పనక్కర్లేదు. ఇలాంటి ఉన్నతమైన వ్యక్తి ఉద్యోగ బాధ్యతలు నుండి విశ్రమిస్తున్నారు అంటే స్నేహితులలో ఒకటిగా కృపావరం అనే నాతో సహా హృదయపూర్వక ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు స్వామి.

## డ్యామేజ్ అయిన వివిధ విడిభాగాలు వేలం వేయబడును డాక్టర్ బి అనురాధ ఐపిఎస్



అక్షర విజేత సిద్దిపేట
వివిధ పోలీస్ స్టేషన్ లలో డ్యామేజ్ అయిన వివిధ రకాల విడిభాగాలు ఫర్నిచర్ ర్యాక్స్, డోర్ ఫ్రేమ్స్, కూలర్స్, హెల్మెట్స్, చైర్స్,  ఇన్వెటర్స్, బోర్ మోటార్స్, లైట్స్, కంప్యూటర్స్, మానిటర్స్, పవర్ బాక్స్, జిరాక్స్ మిషన్స్, టెంట్లు,  షామియానాలు పోలీస్ వాహనాలకు వాడిన బ్యాటరీలు, మరియు వాడిన విడిభాగాలు వేలం వేయబడును.వేలం వేయబడును స్థలం: సిఎఆర్ హెడ్ క్వార్టర్ పెద్ద కోడూరు గ్రామ శివారు, సిద్దిపేట.వేలం 6 తారీకు-7 నెల శనివారం ఉదయం 11:30 గంటలు
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సిద్దిపేట జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్ సాయుధ పోలీస్ దళం పెద్ద కోడూరు గ్రామ శివారు  సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్టేషన్లలో డ్యామేజ్ అయినాయి పోలీసు వాహనాలకు వాడిన బ్యాటరీలు, వివిధ రకాలైన డ్యామేజ్ అయిన వివిధ పోలీస్ స్టేషన్ లలో డ్యామేజ్ అయిన వివిధ రకాల విడిభాగాలు ఫర్నిచర్ ర్యాక్స్, డోర్ ఫ్రేమ్స్, కూలర్స్, హెల్మెట్స్, చైర్స్,  ఇన్వెటర్స్, బోర్ మోటార్స్, లైట్స్, కంప్యూటర్స్, మానిటర్స్, పవర్ బాక్స్, జిరాక్స్ మిషన్స్, టెంట్లు,  షామియానాలు పోలీస్ వాహనాలకు వాడిన బ్యాటరీలు, మరియు వాడిన విడిభాగాలు వేలం వేయబడును  ఇతర వస్తువులు వేలంపాట గురించి పోలీస్ కమిషనర్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ చైర్మన్ అడిషనల్ డిసిపి యస్. మల్లారెడ్డి, వైస్ చైర్మన్ ఏఆర్ అడిషనల్ డిసిపి రామ్ చంద్రరావు, కమిటీ నెంబర్లు సిద్దిపేట ఏసిపి మధు, ఆర్ఐ అడ్మిన్ పూర్ణచందర్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, లను నియమించడం జరిగింది. కమిటీ నిర్ణయించిన ధరలకు 6 తారీకు-7 నెల-శనివారం ఉదయం 11:30 గంటలు నుండి వేలం వేయబడతాయి, ఆసక్తి  ఉన్నవారు మరియు  వేలంపాటలో పాల్గొన్నవారు తేదీ 6తారీకు7 నెల ఉదయం 10 గంటలకు వేలం పాట జరుగు ప్రదేశానికి వచ్చి పేర్లు నమోదు నమోదు చేసుకొని వేలంపాటలో పాల్గొనేవారు ఆధార్ కార్డు లేదా ప్రభుత్వం గుర్తింపు పొందిన ఏదో ఒక కార్డు తీసుకొని రావాలి. వేలంపాట పూర్తి కాగానే వేలం డబ్బులు చెల్లించి పై  వస్తువులు తీసుకొని వెళ్ళవచ్చని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్.,ఒక ప్రకటనలో తెలిపారు.వేలంపాట విషయంలో ఎవరికన్నా ఏవైనా సందేహాలు ఉంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలి.పూర్ణచందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్-8712667416బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్- 9949384565

## అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి.

## జిల్లా  కలెక్టర్ ఆదర్శ్ సురభి



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
అంగన్వాడీ కేంద్రాల్లో  తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండే విధంగా  చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్  కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాల ఏర్పాట్ల పై జిల్లా సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష  సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కడెక్కడ మరుగుదొడ్లు, తాగునీటి వసతి అవసరం ఉందో గుర్తించి వాటిల్లో వేగంగా నిర్మాణాలు ప్రారంభించాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్పందిస్తూ 154 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, 50 కేంద్రాల్లో తాగునీటి వసతి, 10 కేంద్రాల్లో అప్గ్రేడషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆయా కేంద్రాల్లో వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా, జిల్లాలోని ప్రభుత్వ బడుల్లో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వారం గడువులోపు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. వేగవంతంగా, నాణ్యతగా పనులు పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మి బాయి, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, సీడీపీఓ లు, సూపర్ వైజర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోవలక్ష్మీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–
కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కే విశ్వప్రసాద్ రావుపై పరుష పదజాలంతో అగౌరవపరిచిన ఎమ్మెల్యే కోవలక్ష్మీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు ఒక ప్రజాప్రతినిధి అయి ఉండి మా జిల్లా అధ్యక్షులు కే. విశ్వప్రసాద్ వారి తల్లిని పరుష పదజాలాలతో మాట్లాడిన ఎమ్మెల్యే కోవలక్ష్మి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్ యుసిఐ జిల్లా అధ్యక్షులు ఎండి ఆసిఫ్ అలీ కోరారు

## ఎంపీపి ఎంపీటీసీలను సన్మానించిన ఎమ్మెల్యే



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మేఘారెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సాధారణ సర్వసభ సమావేశంలో పాల్గొని మంగళవారంతో ఎంపీపీ ల పదవీకాలం ముగిసిన సందర్భంగా వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి కి బొకే ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఎంపీపీ నీ, ఎంపీటీసీలను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యలపై మర్కుక్ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

**- వినతి పత్రం అందజేసిన మండల బిజెపి నాయకులు**



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో నిరుద్యోగ సమస్యల పై రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు మహేందర్ చేవెళ్ల మరియు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దినేష్ ఆదేశాల మేరకు మర్కుక్ మండలంలో
బీజేవైఎం అధ్యక్షులు పంజా మధు ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలపై మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన చేపట్టి, యువత ఎదురుచూస్తున్నటువంటి, ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం,ఎమ్మార్వో చంద్రశేఖర్ రావుకు మంగళవారం వినతి పత్రం అందచేయడం జరిగింది.వారితో పాటు జనరల్ సెక్రెటరీ రాజేందర్ సింగ్,కోశాధికారి పాల మహేందర్,ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు మొక్కిడి సామెల్,బీజేవైఎం జనరల్ సెక్రెటరీ స్వామి, కుంట సత్యం,ఓబీసీ మోర్చా సెక్రెటరీ మధు,సోషల్ మీడియా కన్వీనర్ కిషోర్ రెడ్డి బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# ప్రతి జర్నలిస్టుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

**కార్పొరేట్ పాఠశాలలో సైతం జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందివ్వాలి**

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్**




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలంతో పాటు రెండు పడకల గదులు నిర్మించి ఇవ్వాలి. కార్పొరేట్ పాఠశాలలలో సైతం జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా విద్యా బోధన అందించాలని టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ టి.కృష్ణ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పరిపూర్ణం లు డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జనరల్ బాడీ సమావేశం సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మహాసభలు సమీపిస్తున్నందున సభ్యత్వ కార్యక్రమంతో పాటు అక్రిడేషన్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. 25 సంవత్సరాల నుండి జర్నలిజంలో ఉంటూ కనీసం కుటుంబానికి భరోసా ఇవ్వలేకపోవడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఒక ప్రత్యేక ప్యాకేజీని ఏర్పాటు చేసి దాని ద్వారా ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ కాలంలో ఇండ్ల పట్టాల పంపిణీలో చేసిన తప్పిదాలను మరోసారి పునరావృతం కాకుండా సేవకులం అనే పేరును సార్ధకత చేసుకోవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీడియా పట్ల వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా వారు ఖండించారు. వేతనాలు లేని వీర సైనికులుగా పనిచేస్తుంటే పాలనపరంగా పలు సమీక్ష జెడ్పి మున్సిపాలిటీ సమావేశాల్లో వీరినీ అగౌరపరచడం అభ్యంతరకరమన్నారు. ప్రస్తుత సమాజంలో మీడియా ప్రాధాన్యతను చెప్పకుండా వారిని అణిచే ప్రయత్నం చేయడం చోద్యనీయమన్నారు. ఒక్కసారి పొలిటికల్ గా కౌన్సిలర్ గా గెలిస్తేనే ఫార్చునర్ కారులో తిరిగే రోజులు ఇవి . 40 సంవత్సరాలు జర్నలిస్టుగా ఉన్న జర్నలిస్టులకు 100 గజాల ఇండ్లు లేకపోవడం పాలకుల పారదర్శతకు నిదర్శనం అన్నారు. ఈరోజు సమావేశంలో మాట్లాడిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు జంగి కాస్మోస్ బుల్ టెన్, ఆర్టిక్యూ న్యూస్ ఛానల్ చైర్మన్ రమాకాంత్ రెడ్డి లు విధి నిర్వహణలో జర్నలిస్టు పడుతున్న ఇబ్బందులను గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ ఒక్కటే నేడు ముందుండి పోరాటం చేస్తుందన్నారు . మంగళవారం జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో నూతనంగా 12 మంది జర్నలిస్ట్ లు సభ్యత్వాలు స్వీకరించారు. 17 మంది జర్నలిస్టులు సభ్యత్వ రెన్యువల్ చేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో గోకులం రవి, వెంకటేష్ , యాదయ్య, ఎం హరి ప్రసాద్ , శ్రీకాంత్, భాస్కర్ ఆంజనేయులు వెంకటయ్య వంశీ దిలీప్ ధనుంజయ నాగరాజు జగత్ ప్రకాష్, ప్రవీణ్, విజయ్ కుమార్ , శివకుమార్, చందర్ నాగరాజు లు పాల్గొన్నారు.

## అక్రమాలను ప్రశ్నిస్తే దాడి చేస్తారా.

## కాలనీవాసులపై దాడిని ఖండించిన ఐక్యవేదిక సతీష్.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తి జిల్లా కేంద్రంలోని 30 వార్డులో బీసీ కురుమన్న, బాలస్వామి లపై జరిగిన దాడికి స్పందించిన మాజీ కౌన్సిలర్ ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్.ఆదివారం నాడు కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో కొంత అక్రమాలు చోటు చేసుకున్నాయనీ, కొందరి కనుసన్నల్లో కాలువల లైనింగ్ మారుస్తూ జరిగే పరిణామాన్ని ప్రశ్నించిన బీసీ కురుమన్న, బాలస్వామి పై కాంట్రాక్టర్ మనుషులు పారలు రాళ్లతో దాడి చేయడానికి ఖండిస్తూ మంగళవారం జంగిడిపురంలోని కురుమయ్య ఇంటికి చేరుకున్న నాయకులు కాలనీవాసులు కులస్తులు.బీసీ కురుమన్నను బాలస్వామిని పరామర్శించిన తర్వాత మాట్లాడుతూ ఇకముందు ఎవరు అయినా కాలనీలో దౌర్జన్యాలు చేయడం మానుకోవాలని మీ పనులు చట్టబద్ధంగా చేయాలని ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ పనులను ఇష్టానుసారంగా చేయరాదని ఎస్టిమేట్ ఎలా ఉంటే అలాగే చేసి మీ మీ బిల్లులను తీసుకోవాలని అలా కాకుండా దౌర్జన్యాలు చేస్తే ఎవ్వరు ఊరుకోరని మీ వెనుక బలం, బలగం ఉంటే మాతో ఇంకా ఎక్కువ బలం, బలగం ఉందని గుర్తించుకోవాలని గట్టిగా హెచ్చరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, బీజేవైఎం జిల్లా నాయకులు మధు యాదవ్, జంగిడి పురం కాలనీ ప్రెసిడెంట్ కురుమయ్య యాదవ్, యూత్ నాయకులు చందు యాదవ్, ఫొటోస్ స్టూడియో శీను, విజేత రాములు, వెంకటయ్య, సాయిబాబా, బాలస్వామి, నరేష్, యాదగిరి తోపాటు 40 మంది యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద గౌడ కుటుంబాన్ని ఆదుకున్న కానా అసోసియేషన్ కేజీకేస్



అక్షర విజేత, కొమురవెల్లి:
ఇటీవల ఆకస్మికంగా మరణించిన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్యాల గ్రామానికి చెందిన మెరిండ్ల శ్రీనివాస్ గౌడ్ కేజీకేస్ సిద్దిపేట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కుటుంబానికి సహాయం చేయాలని కేజీకేస్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. కేజీకేస్ విజ్ఞప్తి మేరకు కౌండిన్య ఆఫ్ నార్త్ అమెరికా అసోసియేషన్ వారు స్పందించి, శ్రీనివాస్ గౌడ్ పెద్ద కూతురు రిషిత బిబిఎ సెకండ్ ఇయర్ హైదరాబాదులో చదువుతుందని తెలిసి తన కాలేజీ ఫీజు యాభై వేల ఐదు వందలు, హాస్టల్ ఫీజ్ యాభై రెండు వేలు, మొత్తం ఒక లక్ష రెండు వేల ఐదు వందల రూపాయలు చెల్లించారు. వారికి కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తరఫున, కేజీకేస్ సిద్దిపేట జిల్లా కమిటీ తరుపున వారి బంధువులు, రాష్ట్రంలోని గౌడ, గీత కార్మికులందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. కోహెడ కోమురయ్య గౌడ్ బండకింది అరుణ్ కేజీకేస్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురుగు రాజేష్ కేజీకేస్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పాల్గొన్నారు.

# రైతు భరోసా పై మహాజన సమావేశం




అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండల పరిధిలోని రాజుపాలెం పిఎసిఎస్ సంఘం సభ్యులు రైతు భరోసా పథక సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. మహాజన సభ సంఘ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో రైతులు పాల్గొని వారి సూచనలు సలహాలు సంఘం యొక్క అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డిఆర్, ఏఆర్ మాలోత్ వాల్యానాయక్,ఏవో విజయభాస్కర్ రెడ్డి,జిల్లా కోపరేటివ్ ఆడిటర్ షేక్ మౌలానా,ఎంపీటీసీ దోమందుల సామేలు, సొసైటీ డైరెక్టర్ బూచిపల్లి వెంకటరెడ్డి, కర్నాటి రామకోటిరెడ్డి,శీలం శ్రీనివాస్ రెడ్డి,చల్లా చంద్రం, కూడలి నాగేశ్వరావు,సొసైటీ బ్యాంక్ సీఈవో బొగ్గుల శివారెడ్డి, కుంపటి శీను, రాజుపాలెం, వెంకటాపురం,నారాయణపురం, నరసింహాపురం,గట్ల గౌరవరం వివిధ గ్రామ రైతులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో ఘన సన్మానం

**డిప్యూటీ తాహసిల్దార్ నుండి అడిషనల్ కలెక్టర్ గా అంచలంచలుగా ఎదిగి రిటైర్మెంట్**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తి జిల్లా వాసి శ్రీనివాసులు బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాము జిల్లా పరిషత్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి శ్రీశైలం శాలువాతో సన్మానం చేసినారు. డిప్యూటీ తహసిల్దార్ గా 1995లో గోపాలపేట చిన్నప్పటినుండి పెదరికంలో కూడా లెక్క చేయకుండా విద్యా ను విద్యాభ్యాసాన్నిచదువుకొని అనేక చిన్నతనంలో చదువులో ర్యాంకులు సాధించినారు. పెబ్బేరు మండలంలో మండలంలో 2000ల సంవత్సరంలో పెబ్బేరు మండలంలో తహసిల్దార్ గా, అనంతరం కొండనాగుల, ఘనపూర్, కొత్తకోట మండలాలలో చేశారు. నారాయణపేటలో ఆర్డీవో గా, మహబూబ్నగర్లో డిప్యూటీ కలెక్టర్గా, గద్వాల నాగర్ కర్నూల్ లో అడిషనల్ కలెక్టర్ గా చేసి రిటర్మెంట్ అయ్యారు. పంజాబ్ తమిళనాడులో కూడా ఎలక్షన్ ఇంచార్జ్ బాధ్యతలు నిర్వర్తించారు. దానితోపాటు బ్లడ్ డొనేషన్ 46 సార్లు చేయగా ఆరుసార్లు గోల్డ్ మెడల్ వచ్చింది. బ్లడ్ డొనేషన్ క్యాంపు ల కొరకు 80 సార్లు క్యాంపెనింగ్ చేయడం జరిగింది. వారు అడిషనల్ కలెక్టర్ గా రిటర్మెంట్ అవుతున్న సందర్భంగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు ఆయనకు ఘనంగా సన్మానించడం జరిగింది. వారు యొక్క ఆదర్శాలను తీసుకొని ప్రతి ఒక్కరు చిన్నతనంలో చదువుకొని సమాజసేవలో చేయాలని పిలిపించడం జరిగింది. వారు సంతోషంగా ఉండాలని పదిమందికి ఆదర్శంగా ఉండాలని సమాజం కొరకు సేవ చేయాలని వారి కుటుంబంతో సహా సంతోషంగా ఎల్లవేళలా ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, వనపర్తి మాజీ కౌన్సిలర్ బిజెపి ఏ సీతారాములు, సుమిత్రమ్మ, బండారు కుమార్ , స్వామి, విజయ్ సాగర్, రాయన్న, బక్క శీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం, జూలై 3,2024
హైదరాబాద్

## మహిళా పోలీస్ స్టేషన్ ను, భరోసా సెంటర్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి



అక్షర విజేత సిద్దిపేట
ఈ కార్యక్రమంలో ఎలాంటి దరఖాస్తులు వస్తున్నాయి రోజుకి ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయి తదితర అంశాల గురించి ఇన్స్పెక్టర్ దుర్గ ను అడిగి తెలుసుకున్నారు.అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ మహిళల దరఖాస్తు పై వెంటనే స్పందించాలని ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. దరఖాస్తు రాగానే ఇరు వర్గాలను పిలిపించి మూడుసార్లు కౌన్సిలింగ్ ఇప్పించాలని తెలిపారు. కౌన్సెలింగ్ ద్వారా ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తుకు రసీదు ఇవ్వాలని సూచించారు. ప్రతి దరఖాస్తు పై అన్ని కోణాలలో పరిశీలించి కాపురాలు నిలబెట్టే విధంగా కౌన్సిలింగ్ ఉండాలని సూచించారు. మహిళా పోలీస్ స్టేషన్ స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ ద్వారా మరియు సిటీమ్ ద్వారా బాలికలకు మహిళలకు రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మహిళా బాధితులకు సత్వర సేవలు అందించాలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు. అన్ని విధాలుగా మెడికల్ మరియు లీగల్ సపోర్ట్ ఇవ్వాలని సూచించారు. భరోసా సెంటర్ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి పిల్లలకు మహిళలకు సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన ఏఆర్ కానిస్టేబుల్ సుధీర్



అక్షర విజేత సిద్దిపేట
చిన్నకోడూరు మండలం గుర్రాలగొంది గ్రామానికి చెందిన మహిళ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో ఎ పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఏఆర్ కానిస్టేబుల్ సుధీర్ , వెంటనే స్పందించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చికిత్స ఆమె యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మంగళవారం రోజు వరకు ఆసుపత్రిలో చికిత్స అత్యవసర పరిస్థితుల్లో పొందుతున్న వ్యక్తులకు, పోలీస్ అధికారులు సిబ్బంది కలసి 103 మంది రక్తదానం చేయడం జరిగింది.

## రేషన్ డీలర్లు సైతం...

ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్లు సైతం గుట్టు చప్పుడు కాకుండా ప్రజల నుంచి కొంటున్నారు. డీలర్లు, కార్డుదారుని వద్ద నుంచి రూ.12 నుంచి రూ.14 వరకు కొంటు రూ.20 అమ్ముకుంటున్నారు. ఇది అధికారులకు తెలిసిన మిన్న కుండిపోతున్నారు. రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం రాగానే ప్రజలు వాటిని తినలేక డీలర్లకు, ఆటోలపై వచ్చే కొనుగోలుదారు లకు బియ్యాన్ని అమ్మివేస్తున్నారు. రేషన్ డీలర్లు ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేయడాన్ని ప్రజలు ఆక్షేపిస్తున్నారు.
ఇది అధికారులకు తెలిసిన మిన్న కుండిపోతున్నారు. రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం రాగానే ప్రజలు వాటిని తినలేక డీలర్లకు, ఆటోలపై వచ్చే కొనుగోలుదారు లకు బియ్యాన్ని అమ్మివేస్తున్నారు. రేషన్ డీలర్లు ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేయడాన్ని ప్రజలు ఆక్షేపిస్తున్నారు.

## నిరుద్యోగ సమస్యల పరిష్కార కోసం నిరసన



అక్షర విజేత సిద్దిపేట
బీజేవైఎం అధ్యక్షుడు నీలం దినేష్ మంగళవారం రోజు సిద్దిపేట జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నీలం దినేష్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు బీజేపీ నంగునూరు మండల అధ్యక్షులు వెంకట్రాం రెడ్డి ,బీజేవైఎం మండల అధ్యక్షులు శిలే దీపక్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ, ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నీళ్ళు - నిధులు - నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం. గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుంది. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. కావున మీరైనా ఈ నిరుద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకెళ్ళమని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేస్తున్నాం.
బీజేవైఎం రాష్ట్ర శాఖ నిరుద్యోగుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రధాన అంశాలు..గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి.
గ్రూప్ - 2, గ్రూప్ - 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి.25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్ పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలి.అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటాయించాలి.
పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో. నంబర్.46ను వెంటనే రద్దు చేయాలి.జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి.

## నగరంలో మళ్లీ మొదలైన పీడీఎస్ బియ్యం దందా

### -తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీస్, సివిల్ సప్లయి అధికారులు




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లాతో పాటు నగరంలో పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం (పీడీఎస్) మళ్లీ పక్కదారీ పడుతోంది. ఈ రేషన్ బియ్యం దందా పూర్తిగా రౌడిషిటర్ల చేతుల్లోకి వెళ్లిపోయింది. ఈ విషయం అధికారులకు తెలిసిన తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఏళ్ల తరబడి ఈ పీడీఎస్ బియ్యంను రీసైక్లింగ్ చేసేతంతు కొనసాగుతుంది. గతంలో రైస్ మిల్లర్లు పీడిఎస్ దందాను నిర్వహించగా ప్రస్తుతం వీరితోపాటు రౌడిషిటర్లు పీడిఎస్ దందాను తమ గుప్పిట్లో పేట్టుకున్నారు. గతంలో నగరంలోని శాంతినగర్, మాలపల్లి, హష్మి కాలనీ, పిలా స్కూల్, ఆటో నగర్, సారంగాపూర్, మహ్మదీయకాలనీ, నట్రాజ్ టాకిస్, మిర్చి కంపౌండ్ లోని అశోక్ నగర్, ఇస్లాంపూర, ఖోజాకాలని, హజ్జాం కాలనీ, పూలాంగ్, రాంనగర్, నేహ్రునగర్ తదితర ప్రాంతాల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడిచేసి పీడీఎస్ బియ్యన్ని పట్టుకున్న విషయం తెలిసిందే. బియ్యం తరలిస్తున్న వారినే పట్టకుంటున్నారే తప్పా సూత్రదారులను అరెస్ట్ చేసిన దాఖాలలు లేవు. గత ప్రభుత్వం హయం నుంచి పీడీఎస్ దందా మరింత ఎక్కువైందనే చెప్పాలి. అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధిల అండదండలతో పీడీఎస్ బియ్యం దందాను వారి అనుచరులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక నగరంలో పీడీఎస్ దందాను రౌడి షీటర్లు గుప్పెట్లో పెట్టుకున్నారనే విషయం తెలిసిందే. ముఖ్యంగా నగరంలోని 1,5,6 పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడి షిటర్లు పీడీఎస్ బియ్యం దందాను యదేచ్చగా కొనసాగిస్తున్నారు. గతంలో పీడీఎస్ బియ్యం దందా వ్యవహారంల్లో రౌడి షిటర్లు తమదంటే తమదే చేల్లలంటు, నువ్వెంత అంటే నువ్వెంత అంటు తీవ్రంగా వాగ్వివాదం చేసుకొని కొందరి ప్రాణాలు కొల్పోయిన సంఘటనలు ఉన్నాయి. కొన్ని రోజుల క్రితం పీడీఎస్ మాఫియా గోడౌన్ లో మరణాయుదాలు లభ్యంకావడం చర్చనీయంశం అయింది. ఈ పీడీఎస్ దందాను అన్ని తానే ఒకరు “నా మాటే శాసనం” అంటు ఈ పీడీఎస్ దందాను ముడుపూలు, ఆరు కాయాలుగా కొనసాగిస్తున్నారు. ఈ వ్యవహారంలో గత అధికార పార్టీ అండదండలతో రౌడి షిటర్లు మరింత రెచ్చిపోయారు. ప్రస్తుతం అధికారంలో లేకపోయిన మాఫీయా డాన్ అగడాలకు అంతేలేకుండ పోతుంది. కొన్ని పీడీఎస్ మాఫీయ ముఠా సభ్యులు మార్డర్ కేసు, అటాప్ట్ మార్డర్ కేసులో ఉన్నారు. ప్రభుత్వం పేదల కోసం కేటాయించిన పీడీఎస్ బియ్యం జిల్లాతో పాటు జగిత్యాల జిల్లా నుంచి రేషన్ మాఫీయా సేకరిస్తుంది. రేషన్ దుకణాల నుంచి బియ్యాన్ని పేదలు తీసుకోగానే ముఠా సభ్యులు మోటార్ సైకిల్లపై, ఆటోల పై ఇంటి ఇంటికి వచ్చి ఒక గోడౌన్ లో దాచిపేడుతున్నారు. ఈ గోడౌన్ ల నుంచి టన్నుల కొద్ది బియ్యాన్ని జిల్లాకు సరిహద్దుల్లో ఉన్న మహరాష్ట్రకు తరలిస్తున్నారు. రేషన్ దుకణాల, ప్రజల నుంచి అధిక రేట్లకు బియ్యాన్ని సేకరించడం, సరిహద్దులు దాటించడం పరిపాటిగా మారింది. ఏప్పుడైన రేషన్ బియ్యం పట్టుబడితే కేవలం డ్రైవర్లపై కేసులు పేడుతూ సూత్రదారులు తప్పించుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ పిడిఎస్ దందా యాథేచ్చగా కొనసాగుతుండడం చర్చనీయంశంగా మారింది. ఇప్పటికైన టాక్స్ ఫోర్స్ పోలీసులు, సివిల్ సప్లయి అధికారులు రౌడి షిటర్లు, రేషన్ డీలర్లు నిర్వహిస్తున్న పీడీఎస్ దందాపై దృష్టి సారించి పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



అక్షరవిజేత, శ్రీశైలం :
శ్రీశైల క్షేత్రం లోక కల్యాణం కోసం మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామి వారికి విశేష పూజలను నిర్వహించారు. శ్రీసుబ్రహ్మణ్య స్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేయబడ్డాయి .సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె,నెయ్యి, కొబ్బరినీళ్లు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించడం జరిగింది.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గం
ఈరోజు మద్నూర్ మండ బీలంలో మద్నూర్ గ్రామంలో కేంద్రీయ సస్యరక్షణ కేంద్రం నుంచి శ్రీమతి నీల రాణి , మరియు రవి శంకర్ విచ్చేసి సోయాబీన్ ,పెసర, మినుము, కంది మరియు పత్తి పంటలను పరిశీలించిడం జరిగింది. ప్రస్తుతం సోయా , పంటలలో రసం పిలిచే పురుగు , పొగాకు లద్దే పంటలను పురుగు, కాండం ఈగ ఆశించే అవకాశం ఉందని గమనించటం జరిగింది.
నివారణకు రసం పిలిచే పురుగు తెల్ల దోమ, పచ్చ దోమ ఉన్నట్లతే ఏసిఫేట్ 300గ్రాము ఒక ఎకరాకి, లద్దే పురుగు ఉన్నట్లయితే ఏమనెక్టిన్ బెంజయేట్ 80గ్రాము ఎకరాకు, అలాగే కాండం ఈగ గమనిచట్లైతే తొలి దశలో మొక్క వదిలిపోయి ఉండి ఆకులు రాలిపోయి పోతే ఏసైఫేట్ 300గ్రాము ఎకరాకు ,కాండం తొలిచే పెంకు పరుగు ఉన్నట్లయితే క్వినల్ఫాస్, లేదా ప్రోపినోఫాస్ 400గ్రాము మందుని ఎకరాకు పిచికారీ చేసుకోవాలి.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, %గావశీ% ప్రియాంక, రైతులు దరాస్ సాయులు, వినోద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి అవగాహన కొరకు ర్యాలీ




అక్షర విజేత సిద్దిపేట
మంగళవారం రోజున వర్షాకాలంలో వచ్చే వ్యాధుల్లో అతీ ప్రమాదకరమైనది డెంగ్యూ వ్యాధి. ప్రతి సంవత్సరం చాలా మంది ప్రజలు ఈ డెంగ్యూ వ్యాధి భారిన పడుతున్నారు దీనికి గల కారణం ఈ వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన లేకపోవడమే దీనికి ముఖ్య కారణం. డెంగ్యూ వ్యాధి సోకితే ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలో ఏ విధంగా ఉండాలో అనే అంశం పై మెరిడియన్ హై స్కూల్ బ్రాంచ్ టు అధ్వర్యంలో మోర్ సూపర్ మార్కెట్ నుండి పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వరకు ప్రజలలో డెంగ్యూ వ్యాధి అవగాహన కొరకు ర్యాలీ తీయడం జరిగింది. ఈ ర్యాలి లో పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజవెంకట్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్స్ రాజేందర్ రెడ్డి, దినేష్, సౌజన్య అధ్యాపకులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నడం జరిగింది. ఈ ర్యాలి ముఖ్య ఉద్దేశం డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన కొరకు.



విజేత
బుధవారం, జూలై 3,2024
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION


## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం.

**న్యాయ పోరాటానికి జర్నలిస్టులు సిద్ధం కావాలి.**

**జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శిలు అంబటి స్వామి, పవన్ కుమార్.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి జిల్లా జర్నలిస్టులు తమ న్యాయమైన హక్కులు సాధించుకోవడానికి న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జెడ్పి కార్యాలయంలో వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ లు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల వారు చెప్పారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్క జర్నలిస్టు ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయ పోరాటానికి సంసిద్ధం కావాలని, పోరాటాల ద్వారానే ఏదైనా సాధించవచ్చని వారు దిశా నిర్దేశం చేశారు. ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఐడీ కార్డుల కోసం ఫోటోలు ఇవ్వాలని వారు కోరారు. త్వరలో ఐడీ కార్డుల పంపిణీ చేయడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారామ్ కు పూల మొక్క ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సలహాదారులు పి సురేష్ శెట్టి, జిల్లా ఉపాధ్యక్షులు డి.రవిప్రసాద్, ఆంజనేయులు, హుస్సేన్, కోశాధికారి జి. రామకృష్ణారెడ్డి, కార్యదర్శులు కడమంచి శేఖర్, సాయిరాం, శివన్న, గంధం రవి,విష్ణు, నరసింహారాజు, మహమ్మద్ జియా, అరుణ్ కుమార్, సూగూరు రమేష్, మనోహర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయ్ మండల కేంద్రంలో బస్టాండ్ వెళ్లే మార్గం (ఆవరణలో) కొన్ని ఏళ్ల నుంచి ఇదే పెద్ద సమస్య ఈ సమస్యకు పరిష్కారం లేదా?



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
భారీ వర్షం కురియడంతో బస్టాండ్కు వెళ్లి దారిలో పెద్ద గుంత ఏర్పడి బస్సులు గాని బైకులు గాని బస్టాండ్ లోపలికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని ప్రయాణికులు వాహన చోదకులు అంటున్నారు ఈ సమస్యతో కొన్ని వేలమంది ప్రజలు మరియు వాహనదారులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారు మరి దేనికి కారణం ఎవరు? గ్రామానికి చెందిన అధికారుల? లేదా లీడర్ల? మరి గ్రామపంచాయతీ వాళ్ల? మరి ఆర్టీసీకి సంబంధించిన అధికారులు? లేదా ప్రభుత్వ నిర్లక్ష్యం వలన? మరి ఆర్ఎంపి వాళ్ళ ?మరి ఈ సమస్యకు కారణం ఎవరు? లేదా మనకెందుకులే మన సమస్యన? మన ఇంటి ముందర మన షాపు ముందర అని అనుకుంటున్నారా? మనం బాగుంటే చాలు అని అనుకుంటున్నారా? దయచేసి ఈ సమస్యకు పరిష్కారం అతి త్వరలో చేయగలరని అందరికీ కోరుకుంటున్నాను అందరికోసం అందరి తరపున కోరడం జరుగుతుంది ఇది నా స్వార్థం కోసం కాదు అందరికోసం దయచేసి ఆలోచించగలరు థాంక్యూ ద మనం బాగుంటే చాలు అని అనుకుంటున్నారా? దయచేసి ఈ సమస్యకు పరిష్కారం అతి త్వరలో చేయగలరని అందరికీ కోరుకుంటున్నాను అందరికోసం అందరి తరపున కోరడం జరుగుతుంది ఇది నా స్వార్థం కోసం కాదు అందరికోసం దయచేసి ఆలోచించగలరు థాంక్యూ ధన్యవాదాలు????



## ఐదు సంవత్సరాలు తమ పరిపాలనకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు...

### శంకర్ పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి.



అక్షర విజేత, శంకర్ పల్లి
తమ ఐదు సంవత్సరాల పరిపాలనకు సహకరించిన అధికారులకు శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు డి. గోవర్ధన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో చివరి మండ ల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు గ్రామాల అభివృద్ధికి అధికారులు ఎంతో సహకరించారని కొనియాడారు. ఎంపీటీసీలు గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఇబ్బందులు ఉన్న ఎంపీటీసీలు తమ గ్రామాల అభివృద్ధికి ఎంతో పాటుపడాలని కొనియాడారు. కాగా కొందరు అధికారులు ప్రజాప్రతినిధులను చులకనగా చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ తమ విధులను సక్రమంగా నిర్వహించలేదని తెలిపారు. అలాగే పంచాయతీరాజ్ అధికారులు ప్రజాప్రతినిధులను ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రజాప్రతినిధులు తమ గ్రామాలను ఖర్చు చేసి ఈ ఐదు సంవత్సరాలు అభివృద్ధి చేశారని తెలిపారు. కాగా మండల సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారులు జరిగిన పనుల వివరాలను తెలిపారు. అనంతరం ఎంపీపీ గోవర్ధన్ రెడ్డిని ఎంపీటీసీలు, ఎంపీడీవో ఇతర శాఖల అధికారులు శాలువతో సత్కరించారు. వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవల్లిక వెంకట్ రెడ్డి ని కూడా శాలువాతో సత్కరించారు. ఎంపీటీసీలు ఒక్కొక్కరిని ఎంపీడీవో వెంకయ్య, ఎంపీపీ శాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గీత, సూపరిండెంట్ రవీందర్, ఏపీవో నాగభూషణం, ఏపీఎం భీమయ్య, డాక్టర్ జయసుధ, మిషన్ భగీరథ ఏఈ చంద్రమోహన్ రెడ్డి, విద్యుత్ అధికారి ప్రవీణ్, ఐసిడిసి అధికారి యశస్విని, ఎంపీటీసీలు నాగేందర్, శోభ, బద్దం సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, యాదగిరి, కో ఆప్షన్స్ సభ్యుడు ఎండి. నయీమ్, ఆయా అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## 3.30 కేజీల గంజాయి పట్టివేత



అక్షర విజేత, నిజామాబాద్ క్రైం :
శతకోటి ఉపాయాలకు అనంత కోటీ మార్గాలు అన్నట్లుగా గంజాయిపై దాడులు నిర్వహిస్తూ కట్టిడి చేస్తున్న, ఎక్కడో ఒక దగ్గర గంజాయి అమ్మకాలు, రవాణను అక్రమార్కులు కొనసాగిస్తూనే ఉన్నారు. అయిన పట్టువదులని విక్రమార్కుడి రీతిలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ పోలీసులు దాడులు నిర్వహిస్తు గంజాయిని పట్టుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లాలో మంగళవారం రెండు వేర్వేరు కేసుల్లో 3.30 కేజీల గంజాయిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే నిజామాబాద్ జిల్లా మోర్తాడ ఎక్సైజ్ పోలీస్ పరిధిలోని వెల్పూర్ వద్ద ఒక యువకుడు 210 గ్రాముల గంజాయితో పట్టుబడ్డాడు. పట్టుబడిన నిందితుడిని గంజాయి ఎక్కడి నుంచి తీసుక వచ్చావని అడిగితే ఆదిలాబాద్ జిల్లా భైంసా నుంచి ముజాయిద్ఖాన్ అనే వ్యక్తి దగ్గరి నుంచి తీసుక వచ్చినట్లు సమాచారం ఇచ్చాడు. ఈ సమాచారంతో ఎన్ఫోర్స్మెంట్ మెంట్ సీఐలు స్వప్న, వెంకటేష్లు సిబ్బంది కలిసి పట్టబడిన నిందితుడితో రెండు కిలోల గంజాయిని అర్డర్ చేశారు. భైంసా నుంచి ముజాయిద్ఖాన్ బైక్పై గంజాయిని తీసుకవచ్చాడు. ఎన్ఫోర్స్మెంట్ మెంట్ పోలీసులను చూసి బైక్ పారివేసి ఆడవిలోకి పారిపోయాడు. బైక్లో ఉన్న గంజాయిని తూకం వేయగా 2.10కిలో గంజాయిగా ఉంది. ఈ కేసులో ఇద్దరిపై కేసు నమోదు చేసిన ఒక నిందితుడు పారిపోవడంతోపాటు రిశ్వంత్ను అనే నిందితుడిని అరెస్టు చేశారు. నిజామాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోమరో కేసులో కిలో గంజాయిని ఎన్ఫోర్స్ మెంట్ పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేశారు. నిందితుల నుంచి బైకులు, సేల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈరెండు గంజాయి కేసుల్లో సీఐలతో పాటు ఎస్సై నర్సింహచారీ, ఉత్తమ్, బోజన్న, రాంబచన్, ఆశన్న, హమీద్, విష్ణు, అవినాష్, మంజుల, సుకన్యలు పాల్గన్నారు. రెండు కేసుల్లో గంజాయిని పట్టుకున్న సిబ్బంది డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి అభినందించారు.

## మృతిని కుటుంబనికీ ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి. పూజల హరి కృష్ణ.



అక్షర విజేత సిద్దిపేట
మంగళవారం రోజు చిన్నకోడూరు మండలం ఓబుల పూర్ గ్రామం లో ఇటీవల కాలం గౌర బోయిన భూమయ్య అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది. ఆ కుటుంబాన్ని సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించీ వారికి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు.. ఈ కార్యక్రమం లో సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు కలీముద్దీన్ సాంబమూర్తి రాజి రెడ్డి జనార్దన్ రెడ్డి. శ్రీకాంత్. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పల్లి రాజు గౌడ్. ఉపాధ్యక్షులు మహేష్ తదితరులు గ్రామ కాంగ్రెస్ నాయకులు మైనారిటీ నాయకులు యూసుఫ్ షాదుల్ల బాబు మియా. భూమయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## రైతు బంధు అమలుపై అభిప్రాయాల సేకరణ




అక్షర విజేత పిట్లం.
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చిల్లర్గీ( హెడ్ క్వార్టర్స్) రాంపూర్(కలన్) గ్రామంలోని సహకార సంఘం భవనంలో మంగళవారం రైతు బందు పథకం అమలుపై సహకార సంఘం సభ్యుల అభిప్రాయ సేకరణ,సూచలనపై ప్రత్యేక సర్వ సభ్య సమావేశం.
ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ టి వెంకట్ రెడ్డి ఆర్ సి ఎస్ సీసీ హైదరాబాద్ వారు మాట్లాడుతూ రైతు బందు పథకం అమలు గురించి రైతుల నుంచి వివరాలు వారి అభిప్రాయ సేకరణ తీసుకోవడం జరిగింది.రైతులు మాట్లాడుతూ...రైతు బిమ 80సంవత్సరాల వరకు అమలు చేయాలని,రైతు బందు 10 ఎకరాల వరకు ఒకరు 5 ఎకరాల వరకు ఈవ్వలని మరియు పట్టవున్న భూమి ఎంత ఉంటే అంత భూమికి ఇవ్వాలని మరియు రైతుబంధు పంట వేయకముందే వేస్తే ఉపయోగం ఉంటుందని రైతులు కోరారు.
ఈ కార్యక్రమంలో చిల్లర్గి సొసైటీ చైర్మన్ ఒంటరి శపథం రెడ్డి,పీట్లం మండల ఏవో కిషన్,వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి,ఏఈవో లావణ్య,సెక్రెటరీ సంతోష్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ లు సొసైటీ సిబ్బంది, మరియు నాయకులు సూరత్ రెడ్డి జంబిగా కుమ్మరి చిన్న రాములు రాంపూర్ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి రైతులు పాల్గొన్నారు.

## అటవీ హద్దుల నిర్ణయానికి జాయింట్ సర్వే



అక్షర విజేత సిద్దిపేట
అటవీ హద్దులను నిర్ధారించుటకు మరియు ఆక్రమణలను తొలగించుటకు ఫారెస్ట్ మరియు రెవెన్యూ జాయింట్ సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23738 హెక్టార్ల అటవీ విస్తీర్ణం 77 ప్రాంతాలలో కలదని అన్నారు. అటవీ హద్దులను నిర్ధారించుటకు మరి ఆక్రమణల తొలగించుటకు అటవీ మరియు రెవెన్యూ శాఖలు జాయింట్ సర్వే పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్లో ఉన్న అటవీ బ్లాక్ లను తగినట్లు నోటిపై చేయుటకు వివాదాలను తొందరగా పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ రికార్డులలో అటవీ బ్లాక్ లను చేర్చాలని అన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు మరియు వైసవికాలంలో మంటల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, ఫారెస్ట్ రేంజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి: సిఐటియు




అక్షర విజేత మధిర
మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని స్థానిక ఎండిఓ కార్యాలయం ముందు మంగళవారం ధర్నాను నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గత నాలుగునెలల నుండి వేతనాలు చెల్లించటం లేదని, అదేవిధంగా పెంచిన 3000 జీతం ఇవ్వటం లేదని, కనీస సౌకర్యాలు ఏర్పరచడం లేదని వీటిని అన్నిటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా వీటి పరిష్కారం కోసం జూలై 9వ తేదీన అన్ని స్కూళ్లలో వంట బంద్ చేసి నిరసన తెలపాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు రమాదేవి, ధనలక్ష్మి, తిరుపతమ్మ, కనకదుర్గ, రంజాన్బి ,అర్లమ్మ,దుర్గా, కృష్ణకుమారి,రాజ్యం ,పూర్ణిమ, చెన్నమ్మ, జానకి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.